



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 25-11-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 58 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## వరద సాయం అందడంలో తప్పులు జరగకూడదు

### వరద సహాయక చర్యలపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: ( విజయభాను న్యూస్) : ఏపీలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్, అనంతపురం జిల్లాల కలెక్టర్లతో బుధవారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు ప్రగతిని సీఎం పరిశీలించారు. నిత్యవసరాల పంపిణీ, వరద బాధిత కుటుంబాలకు అదనంగా రూ.2వేల పంపిణీ, సహాయ శిబిరాలు, విద్యుత్తు-తాగునీటి సరఫరా పునరుద్ధరణ, వైద్య - ఆరోగ్య శిబిరాలు, దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం, గల్లంతైన వ్యక్తుల ఆచూకీ, పశుదాణా పంపిణీ తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించారు. అనంతరం అంశాల వారీగా వరద నష్టం నివేదికలను- సహాయ చర్యల్లో ప్రగతిని సీఎంకు అధికారులు వివరించారు. 95,949 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందించే కార్యక్రమం శరవేగంగా చేశామని కలెక్టర్లు తెలిపారు. మొత్తం నాలుగు జిల్లాల్లో 19,832 మందికి మినహా అందరికీ నిత్యావసరాలు అందాయని తెలిపారు. ఈ సాయంత్రంలోగా వీరికి కూడ నిత్యావసరాలు అందిస్తున్నామన్నారు. వరద బాధిత కుటుంబాలకు రూ.2వేల చొప్పున అదనపు సహాయం దాదాపుగా అందిందని వివరించారు. సహాయక శిబిరాల నుంచి ప్రజలంతా తిరిగి ఇళ్లకు వెళ్లారన్నారు.

కడపలో 155 గ్రామాలకు విద్యుత్తు అంతరాయం కలిగితే.. అన్నింటికీ పునరుద్ధరించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రాంత సీఎండీ ఇక్కడే ఉండి... విద్యుత్తును పూర్తిగా పునరుద్ధించారని పేర్కొన్నారు. నిన్న మళ్లీ భారీ వర్షం కారణంగా 8 ఆవాసాలకు మాత్రమే విద్యుత్తు పునరుద్ధరణలో ఇబ్బందులు వచ్చాయని, ఈరోజు పునరుద్ధరిస్తామన్నారు. అన్ని తాగునీటి పథకాలను పునరుద్ధరిస్తున్నామని, ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. రాజంపేటలో 36 బోర్లు వేసి..

తరువాయి 2లో..

### ప్రధాని మోదీ, అమిత్‌షాకు సీఎం వైఎస్ జగన్ లేఖ

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేర్వేరుగా లేఖలు రాశారు. తక్షణ వరద సాయం కింద రూ.1000 కోట్లు మంజూరు చేయాలని సీఎం కోరారు. ఏపీలో వరద నష్టం అంచనాకు కేంద్ర బృందాన్ని పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఐఎంటీసీ బృందాలను రాష్ట్రానికి పంపాలని కోరారు. భారీవర్షాల వల్ల 6.54 వేల కోట్ల నష్టం వాటిల్లిందని సీఎం లేఖలో పేర్కొన్నారు.

"నాలుగు జిల్లాల్లో అసాధారణ వర్షపాతం నమోదైంది. చాలాచోట్ల 20 సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లిందని" సీఎం వైఎస్ జగన్ లేఖలో వివరించారు.

"తిరుపతి, తిరుమల, నెల్లూరు, మదనపల్లె, రాజంపేటలో భారీ వర్షాలకు పలు ప్రాంతాలు నీటమునిగాయి. 196 మండలాలు నీటమునిగాయి. 324 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాం. కడప, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో రహదారులు, చెరువులు, కాల్వలు కోతకు గురయ్యాయి. చెరువులు గండ్లు పడడం వల్ల చాలా ప్రాంతాలు నీటమునిగాయని" సీఎం జగన్ లేఖలో పేర్కొన్నారు.

## బీసీల అభ్యున్నతికే జనగణన కోరుతూ తీర్మానం

- 2022లో దేశ జిడిపి 9.1% చేరుతుందని ఆర్థిక సేవల సంస్థ గోల్డ్ మేన్ సేచ్స్ అంచనా
- రాష్ట్రంలో నాణ్యమైన విద్యనందించేందుకు ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం
- చంద్రబాబు బాధకు పరిష్కారమే లేదు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్ ) : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటినుండి బిసిల అబ్యున్నతి, సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టడం జరిగిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లఢించారు. బిసిల జనాభా ఎంతన్నది ఖచ్చితంగా తెలిస్తే వారికి మరింత మంచి చేయడానికి అవకాశం ఉంటుందని ఈ మేరకు బిసి జనగణన చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూ శాశన సభలో తర్మాణం చేయడం జరిగిందని అన్నారు. జగగణన ద్వారా బిసిలకు విద్య, సామాజిక, ఆర్థిక, రాజకయంగా మరింత మేలు కలుగుతుందని అన్నారు.

కరోనా నియంత్రణలోకి రావడం, అంతర్జాతయ ప్రయాణాలు సాధారణ స్థితికి వస్తున్న నేపద్యంలో రానున్న 2022 సంవత్సరంలో దేశ జిడిపి 9.1% కి చేరుతుందని ప్రముఖ అర్థిక సేవల సంస్థ గోల్డ్ మేన్ సేచ్స్ అంచనా వేయడం శుభపరిణామమని అన్నారు. కరోనా మందు జిడిపి కేవలం 8% మాత్రమే ఉండేదని గుర్తుచేసారు. ద్రవ్యోల్బణం కూడా 5.8% నుండి 5.2% తగ్గుతుందని సంస్థ అంచనావేసిందిని వెల్లఢించారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నాణ్యతను పెంచేందుకు నూతన అద్యాయానికి శ్రీకారం చుట్టిందని ప్రపంచ బ్యాంకు మరియు కేంద్రప్రభుత్వంతో 250మిలియన్ డాలర్ల వ్యయంతో ఓ ప్రాజక్టుకు సంబందించి లీగల్ అగ్రిమెంట్ పై సంతకం చేసిందని అన్నారు. రాష్ట్రంలోని 50 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరేలా చేపట్టిన ఈ ప్రాజక్టు ద్వారా క్వాలిటీ ఆఫ్ లెర్నింగ్ మరింత మెరుగుపడుతుందని అన్నారు.

చంద్రబాబు బాధను ఆదేవుడు కూడా తీర్చలేడని ఆయన రోదన ఆవేదన ప్రజలకోసమైతే మరోలా

తరువాయి 2లో..

## ఇకపై ప్రభుత్వ నిబంధనలకు లోబడే సినిమా టికెట్ ధరలు

### - సినిమాటోగ్రఫీ చట్టానికి సవరణ బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి పేర్ని నాని



అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో ఆన్‌లైన్ సినిమా టికెట్ల విక్రయాల కోసం సినిమాటోగ్రఫీ చట్టానికి సవరణ బిల్లును రాష్ట్ర మంత్రి పేర్ని నాని శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నాని మాట్లాడారు. 'సినిమా థియేటర్లలో రోజుకు నాలుగు ఆటలు మాత్రమే వేయాల్సిన చోట ఇష్టారాజ్యంగా ఆరేడు వేస్తున్నారు. బెనిఫిట్ షోల పేరిట టికెట్‌కు రూ.500 - రూ.1000 వరకు వసూలు చేస్తున్నారు. ఏ చట్టం మమ్మల్ని ఆపలేదని కొందరు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏ చట్టమైనా తమకు అనుకూలంగా ఉండాలని ఇంకొందరు భావిస్తున్నారు. ప్రస్తుతం సినిమా హాళ్లలో జరుగుతున్న వ్యవహారాలకు ఆన్‌లైన్ టికెట్ ప్రక్రియ ద్వారా అడ్డుకట్ట వేయొచ్చు. ఇకపై ప్రభుత్వం చెప్పిన సమయాల్లో మాత్రమే సినిమాను ప్రదర్శించాలి.

ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడే టికెట్ ధరలు నిర్ణయించాల్సి ఉంటుంది. బస్సు, రైలు టికెట్లు, విమాన టికెట్ల తరహాలోనే ఇంటి వద్ద నుంచే సినిమా టికెట్లనూ ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయొచ్చు.

రాష్ట్రంలోని 1,100 థియేటర్లలో ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయం చేపడతాం. రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న హీరోలు, పెద్ద హీరోల సినిమాలనే వ్యత్యాసాలు లేవు.

తరువాయి 2లో..

## నా సతీమణిపై అనుచిత వ్యాఖ్యలతో ఎంతో బాధపడ్డా

### తెదేపా అధినేత చంద్రబాబు



తిరుపతి: రాష్ట్రంలో వరదలు మానవ తప్పిదం వల్లే వచ్చాయని తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్‌మెంట్ తెలియదని.. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టలేదని విమర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లాలో ఆయన బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాపానాయుడుపేట వద్ద ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. గొలుసుకట్టు చెరువులు ఉంటాయని.. వాటిలోకి వరద రాకముందే నీటిని విడిచిపెట్టాల్సి ఉంటుందన్నారు. అలా చేయని పక్షంలో

తరువాయి 2లో..

## జమ్ముకశ్మీర్‌లో చిక్కుకున్న 120 మంది సిక్కోలు యాత్రికులు

శ్రీకాకుళం: శ్రీకాకుళం నుంచి సింధు పుష్కరాలకు వెళ్లిన జిల్లా వాసులకు చేదు అనుభవం ఎదురైంది. మైసూర్‌కు చెందిన అకుల్ ట్రావెల్స్ ఏజెన్సీ ప్రతినిధులు.. శ్రీకాకుళం స్థానికులను టూరిజం పేరుతో యాత్రకు తీసుకెళ్లారు. ఒక్కో కపుల్ నుంచి 60 వేలను ట్రావెల్ సిబ్బంది వసూలుచేశారు. ఈ క్రమంలో 120 మంది యాత్రికులు జమ్ముకశ్మీర్‌లోని కట్రా వద్ద హోటల్‌కి చేరుకున్నారు.

ఆ తర్వాత.. ట్రావెల్ సిబ్బంది యాత్రికులను అక్కడ వదిలేసి పరారయ్యారు. దీంతో హోటల్ వారు

తరువాయి 2లో..






## మురుగునీటి శుద్ధి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : మురుగునీటి శుద్ధి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్లో ఇంజనీరింగ్ అధికారులతోనూ టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ప్రతినిధులతోనూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెందుర్తి, గాజువాక, మల్కాపురంలో మురుగునీటి శుద్ధి చేయు ప్రాజెక్టు, నీటి సరఫరా పనులను సమీక్షించి, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పనులను పునరుద్ధరించాలని, సంబంధిత కాంట్రాక్టర్ ప్రతి ఇంటి మురికినీటి నెట్వర్క్ ను ప్రధాన పైపులైనుకు అనుసంధానం చేయడంతో పాటు దశలవారీగా ప్రారంభించడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. హెచ్.పి.సి.ఎల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నీటి సరఫరా సక్రమంగా చేసేందుకు పైపులైన్ల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విశాఖ నగరం భారతదేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి ట్రీట్మెంట్ ప్లాంట్ గా అవతరిస్తుందని తెలిపారు. పిఎంసి, ఏపీయుఐఎఎంఎల్ ప్రాజెక్టుల కింద కీలకమైన ప్రధాన భాగాలు జాతీయ రహదారులు రైల్వే క్రాసింగులు మొదలైనవి దృష్టిలో పెట్టుకొని, ఆయా అధికారులతో సమావేశం ఏర్పరచుకొని పనిచేయాలని ఈ విషయంలో కాంట్రాక్టులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జివిఎంసి ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్(పి.డి-3), స్మార్ట్ సిటీ మేనేజర్, టాటా ప్రాజెక్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ సీతా మహాలక్ష్మి



విశాఖపట్నం : రెవిన్యూ డివిజన్ పరిధిలో గల భీమిలి, పెందుర్తి, సబ్బవరం, విశాఖపట్నం అర్బన్1, అర్బన్ 2, ఐసీడీఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 16 అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు ,3 మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు, 70 అంగన్వాడీ ఆయాల పోస్టులకు ధరకాస్తులు ఆహ్వానించగా ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఆర్డిఓ కే.పెంచల కిషోర్ అధ్యక్షతన ఎంపిక కమిటీ నిర్వహించిన ఇంటర్వ్యూలకు మొత్తం 56 పోస్టులకు 270 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు సీతా మహాలక్ష్మి తెలిపారు.



**విశాఖ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఓలిశెట్టి తాతాజీ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి లోడగల కృష్ణ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం విశాఖ కోస్టల్ బ్యాటరీ నావెల్ క్యాంటీన్ ఎదురుగా గంగాదేవి గుడి దగ్గర జరిగినది,**

# అయ్యన్నపాత్రుడిని అడ్డుకున్న నర్సీపట్నం పోలీసులు



నర్సీపట్నం: శాసనసభలో తెదేపా అధినేత చంద్రబాబు సతీమణిపై వైకాపా నేతల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ విశాఖ జిల్లా నర్సీపట్నంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నిరసనకు పిలుపునిచ్చారు. దీంతో ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. అసెంబ్లీలో జరిగిన పరిణామాలను వ్యతిరేకిస్తూ స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడానికి నిరసనగా వెళ్లాలని అయ్యన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏ విధమైన అనుమతులు లేవని అయ్యన్నపాత్రుడిని పోలీసులు అడ్డుకున్నారు. కాగా నిరసన కార్యక్రమాన్ని నిలిపే ప్రసక్తే లేదని ఆయన పోలీసులకు తేల్చి చెప్పారు.

## కొడాలి నాని సహా మరో ముగ్గురికి భద్రత పెంపు



అమరావతి: ఏపీ మంత్రి కొడాలి నాని సహా మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత పెంచింది. కొడాలి నానితో పాటు ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, అంబటి రాంబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిలకు అదనపు భద్రత కల్పించారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన పరిణామాల దృష్ట్యా వారికి భద్రత పెంచారు.

కొడాలి నానికి 2o2కు అదనంగా 1o4 గన్‌మెన్ల భద్రత.. ఆయన కాన్వాయ్‌లో అదనంగా మరో భద్రత వాహనాన్ని కేటాయించారు. మిగిలిన ముగ్గురు ఎమ్మెల్యేలకు అదనంగా 3o3 గన్‌మెన్లతో భద్రత కల్పించారు. అసెంబ్లీ పరిణామాలపై సామాజిక మాధ్యమాల్లో బెదిరింపులు వచ్చాయని.. ఈ నేపథ్యంలో ఫిర్యాదుల ఆధారంగా కొడాలి నాని, ముగ్గురు ఎమ్మెల్యేలకు భద్రతను పెంచినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# వైకాపా మంత్రులకు వ్యతిరేకంగా టీడీపీ వినూత్న నిరసన కార్యక్రమం

## - సీఎం జగన్ వేషధారణకు సీమంతం నిర్వహించిన టీడీపీ మహిళలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 33వ వార్డు నుంచి తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ పార్టీ ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మీద అసెంబ్లీ లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మీద వైసీపీ మంత్రులు, కొడాలి నాని , అనిల్ కుమార్ యాదవ్ ,ఎమ్మెల్యే లు అంబటి రాంబాబు , వల్లభనేని వంశీ , ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి ,చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా విశాఖ టీడీపీ నాయకులు గత రెండురోజులుగా చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీనికి కొనసాగింపుగా బుధవారం టీడీపీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి, మహిళా నాయకురాలు విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి ఆధ్వర్యంలో మరింత వినూత్నంగా జగన్ వేషధారునికి సీమంతం నిర్వహించారు. మహిళా కార్యకర్తలు, నాయకామణులు ఉత్సాహంగా సీమంతం, పేరంటం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ జగన్ అసమర్ధ పాలనతో, విలువల్లేని రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ కుమార్తెగా క్రమశిక్షణ తో పెరిగి రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేని భువనేశ్వరి పై అవాకులు చెవాకులు పేలిన దుష్టులు త్వరలోనే ఫలితం అనుభవిస్తారని జోస్యం చెప్పారు. రాష్ట్రాన్ని పాలించడం చేతకాక ప్రజల దృష్టి మరల్చేందుకు భజనపరులతో చంద్రబాబు కుటుంబాన్ని వ్యక్తిగతంగా దూషిస్తున్నారని విమర్శించారు. మాటతప్పడం, మడమతిప్పడమే జగన్ కి తెలిసిన విద్య అన్నారు. చేతకాని పాలనతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ ఏమాత్రం మానవతా విలువల్లేకుండా మహిళలపై కువిమర్శలకు నిరసనగా జగన్ మరియు ఆయన భజనపరులను ఆడంగులుగా వినూత్న సీమంత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకుని చంద్రబాబు కుటుంబాన్ని క్షమాపణ కోరాలని దుష్ట మంత్రిలను వెంటనే బర్తరఫ్ చెయ్యాలని చక్రవర్తి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జాగరపు చిన్న , కోనేటి సురేష్ , ఎల్లపు శ్రీను, సురేంద్ర, ఈరోతి చిన్న కుమార్ , యు పైడ్రాజు ఈ వినూత్న సీమంత కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

# విశాఖ కేంద్రంగా అమెజాన్ ద్వారా గంజాయి.. నలుగురి అరెస్టు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ కేంద్రంగా ప్రముఖ ఈ కామర్స్ సంస్థ 'అమెజాన్' ద్వారా ఆన్‌లైన్‌లో గంజాయి స్మగ్లింగ్ జరుగుతున్నట్లు మధ్యప్రదేశ్ పోలీసులు ఇప్పటికే గుర్తించారు. ఈ మేరకు నగరానికి వచ్చి గంజాయిని సరఫరా చేసే శ్రీనివాస్ అనే వ్యక్తితో పాటు అమెజాన్ పికప్ బాయ్స్ కుమారస్వామి, కృష్ణంరాజు, వెంకటరమణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారిచ్చిన సమాచారం మేరకు విశాఖలో పోలీసులు విచారణ చేపట్టారు.

ఈ నెల 13న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ సమీపంలో ఓ దాబాలో గంజాయి పట్టుబడటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా విశాఖ నుంచి అమెజాన్ యాప్ ద్వారా గంజాయి అక్కడికి వచ్చినట్లు గుర్తించారు. విశాఖ నుంచి వచ్చిన గంజాయిని పికప్ చేసుకునే ముగ్గురిని మధ్యప్రదేశ్‌లోని బెండీ ప్రాంతంలో అరెస్టు చేశారు. ఆ కేసులో భాగంగానే విచారణ నిమిత్తం మధ్యప్రదేశ్ పోలీసులు ఇవాళ విశాఖ చేరుకున్నారు. వీరితో పాటు ఎస్ఈబీ అధికారులు కూడా రంగంలోకి దిగారు.

కరివేపాకు పొడి, హెర్బల్ పౌడర్ల పేరుతో అమెజాన్ పికప్ బాయ్స్ సహకారంతో గంజాయిని విశాఖ నుంచి స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. శ్రీనివాసరావు ఇంట్లో సోదాలు చేసి అమెజాన్ స్టిక్కర్లు, ప్యాకింగ్ మెటీరియల్‌తో పాటు కొంత గంజాయిని సీజ్ చేశారు. పట్టుబడిన నలుగురు నిందితులు విశాఖలోని కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని స్టోర్ ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ఎస్ఈబీ అధికారులు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# వరద సాయం అందడంలో తప్పులు జరగకూడదు

వాటిద్వారా నీటిని పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పునరుద్ధరించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ టెండర్లతో ప్రతి ఇంటినీ క్లీన్ చేస్తున్నామని తెలిపారు. దురదృష్టవశాత్తూ వరదల కారణంగా మరణించిన వారికి నష్టపరిహారాన్ని కూడా శరవేగంగా అందించామని కలెక్టర్లు తెలిపారు. మృతదేహాలు లభ్యమైన కుటుంబాలకు వెంటనే అందించామని చెప్పారు. గల్లంతై ఆచూకీ లభ్యంకాని వారి విషయంలో ఎఫ్ఐఆర్, పంచనామాలు పూర్తిచేస్తున్నామని తెలిపారు.

**సహాయ చర్యలపై అధికారులకు సీఎం ఆదేశాలు..**

దాదాపు 95 వేల కుటుంబాలు వరదలకు ప్రభావితం అయ్యాయని, ప్రభుత్వం ఇస్తున్న సహాయం పూర్తిగా వారికి అందాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. సహాయం అందించడంలో ఎక్కడా తప్పులు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. తాగునీటి విషయంలో అధికారులు శరవేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినందున.. తాగునీటి కొరత రాకుండా చూడాలని, దీనిపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో కూడా ఇబ్బంది రాకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. తాగునీరు, కరెంటుకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు. తాగునీటి అంశాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకోవాలి. ప్రతిరోజూ కూడా వ్యక్తిగతంతా కలెక్టర్లు పర్యవేక్షించాలి. 104 కాల్ సెంటర్‌కు వచ్చిన వినతులపై వెంటనే రెస్పాండ్ కావాలని శానిటేషన్‌మీద బాగా శ్రద్ధ పెట్టాలి. కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. 104 నంబర్‌ను బాగా ప్రచారం చేయాలి.

ఎవరికైనా ఏదైనా అందకపోయినా, ఏదైనా ఇబ్బంది ఉన్నా 104కు కాల్‌చేస్తే వెంటనే స్పందించాలి, వారికి సహాయాన్ని అందించాలి.

పశునష్ట పరిహారమూ అందించాలి

చనిపోయిన పశువులకు వెంటనే పరిహారం అందించాలి. పశువులకు వాక్సినేషన్ చేయాలి. పశువుల దాణా కూడా పంపిణీచేయాలి.

**పూర్తిగా దెబ్బతిన్నవారికి కొత్త ఇళ్లు**

పూర్తిగా దెబ్బతిన్న, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు సంబంధించి పరిహారాన్ని వేగంగా అందించాలి. వచ్చే 3-4 రోజుల్లో ఇళ్లకు సంబంధించి పరిహారం వారికి అందాలి. అంతేకాక పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు సంబంధించి కొత్త ఇళ్లను మంజూరు చేయాలి.

వారికి రూ.95వేల చొప్పున పరిహారంతోపాటు కొత్త ఇంటికి రూ.1.8లక్షలు మంజూరుచేయాలి. దీనివల్ల వారు వెంటనే పనులు ప్రారంభించగలుగుతారు.

**పంట నష్టపరిహారం**

పంట నష్టహారానికి సంబంధించి కూడా ఎన్యుమరేషన్ చురుగ్గా సాగాలి. రోడ్ల పునరుద్ధరణకు సంబంధించి కలెక్టర్లు వెంటనే నివేదికలు ఇవ్వాలి. ఈ నివేదికలు ప్రకారం వెంటనే ప్రణాళికలు వేసి పనులు ప్రారంభించాలి. ఈ పనులకు ప్రాధాన్యత ఇచ్చి నిధులను మంజూరుచేయాలి. నెలరోజుల్లోగా శాశ్వత పనులు మంజూరు కావాలి. కలెక్టర్లతో సమన్వయం చేసుకుని వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూసుకోవాలి.ఈలోగా రవాణాకు ఇబ్బంది రాకుండా తాత్కాలిక పనులు వెంటనే చేపట్టాలి. చెరువులు, గట్లకు సంబంధించి పునరుద్ధరణ పనులు వెంటనే మొదలుకావాలి. 2017లో అన్నమయ్య ప్రాజెక్టు నివేదికను పట్టించుకోలేదు గతంలో అన్నమయ్య ప్రాజెక్టుపై నివేదికలను పట్టించుకోలేదు.

సమీక్షా సమావేశానికి సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, డీజీపీ గౌతం సవాంగ్, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, సివిల్ సప్లైస్ కమిషనర్ ఎం గిరిజా శంకర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఎం ఎం నాయక్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనంతపురము జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణ, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం ఎన్ హరేంద్రప్రసాద్‌లు హాజరయ్యారు.o

## నా సతీమణిపై అనుచిత వ్యాఖ్యలతో ఎంతో బాధపడ్డా

మిగతా చెరువుల్లోనూ నీరు నిండిపోయి వరదలు వచ్చే ప్రమాదముంటుందని చెప్పారు. తాను సీఎంగా ఉన్నప్పుడు రాత్రిళ్లు కూడా పనిచేసి కలెక్టర్లను క్షేత్రస్థాయికి పంపి నియంత్రణ చర్యలు చేపట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. వరద బాధితులు, మృతుల కుటుంబాలకు సాయం అందే వరకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

కుప్పంలో దౌర్జన్యం చేసి గెలిచారు

రౌడీయిజం చేసి కుప్పం మున్సిపాలిటీని వైకాపా గెలిచిందని.. దాన్ని ఇప్పుడు పెద్ద ఇష్యూ చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. చిన్న కుప్పం పట్టణంలో అక్రమాలు చేసి మొనగాళ్లమని విర్రవీగుతున్నారని.. దొంగ ఓట్లు వేసి దౌర్జన్యంగా గెలిచారని ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడే బాధ్యత ప్రజలపైనే ఉందని చెప్పారు. ఎవరి కోసం తెదేపా పోరాడుతుందో 5 కోట్ల ప్రజలు ఆలోచించాలన్నారు. తాను కంపెనీలు తెస్తే వీళ్లు దందాలు చేస్తున్నారని.. ఇలాంటి ఉన్మాదులతో పోరాడాలా? అని ప్రశ్నించారు. రూ.వేలకోట్లు అక్రమంగా సంపాదించి ఎన్నికల్లో అక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నా..

తెదేపా 22 ఏళ్లు అధికారంలో ఉన్నా తన సతీమణి ఏనాడూ బయటకు రాలేదని.. అసెంబ్లీలో ఆమె వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వైకాపా నేతలు మాట్లాడారని విమర్శించారు. 40 ఏళ్లలో ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నానని చెప్పారు. అలిపిరిలో తన కారుపై మందుపాతర పేలినా భయపడలేదని.. తన సతీమణిపై అనుచిత వ్యాఖ్యలతో ఎంతో బాధపడ్డానన్నారు. కౌరవ సభలో ఉండలేనని చెప్పి బయటకు వచ్చేశానని.. ప్రజల వద్దకు వెళ్లి ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని చెప్పానని తెలిపారు. తప్పుడు పనులు చేసేవారిని వదిలిపెట్టనని చెప్పారు. అధికారంలోకి వచ్చాక వైకాపా పెట్టిన అక్రమ కేసులపై విచారణ చేసి బాధ్యులను శిక్షిస్తామన్నారు.

## ఇకపై ప్రభుత్వ నిబంధనలకు లోబడే సినిమా టికెట్ ధరలు

కొన్ని సినిమాలకు డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలకు వచ్చిన కలెక్షన్లకు, జీఎస్టీ చెల్లింపులకు పొంతన లేదు. ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు యథావిధిగా ఆన్‌లైన్ విధానం ద్వారా వస్తాయి. ప్రభుత్వంపై బురద జల్లడానికి సినిమా వాళ్లు ప్రయత్నిస్తే అర్థముంది.. రాజకీయ పార్టీలకెందుకు?. ఆన్‌లైన్ టికెట్ల వ్యవహారంపై డిస్ట్రిబ్యూటర్లకూ, నిర్మాతలకూ లేని అభ్యంతరం ఇతరులకెందుకు? కొందరు సినిమా హాళ్ల రాబడులు చూపించి అప్పులు తీసుకుంటామని నిందలు వేస్తున్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహిస్తుంది. ఆర్బీఐ గేట్‌వే ద్వారా ఏ రోజుకారోజు సినిమా హాళ్లకు డబ్బు చెల్లింపులు చేస్తాం. ప్రజలకు మెరుగైన సేవలందించే చట్టం ఇది. వారంతా మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని పేర్ని నాని సభకు వివరించారు.

పాతవాహనాల నియంత్రణకు హరిత పన్ను..

వాహన పన్నుల చట్టంలోనూ సవరణలు చేసినట్లు మంత్రి పేర్ని నాని తెలిపారు. పాత వాహనాలను నియంత్రించేందుకు హరిత పన్ను (గ్రీన్ టాక్స్) విధిస్తున్నట్లు చెప్పారు. మోటారు సైకిళ్లు, ఆటోలకు ఈ పన్ను వర్తించదని స్పష్టం చేశారు. రూ.20 లక్షలు విలువ దాటిన 4 వీలర్స్‌పై 4 శాతం హరిత పన్ను ఉంటుందన్నారు.

## జమ్ముకశ్మీర్‌లో చిక్కుకున్న 120 మంది సిక్కోలు యాత్రికులు

డబ్బులు కట్టాలని 120 మంది యాత్రికులు నిర్బందించారు. ప్రతి ఒక్కరు.. తలా పదివేలు కట్టాలంటూ యాత్రికులను హొటల్ సిబ్బంది డిమాండ్ చేశారు. దీంతో యాత్రికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యాత్రికులలో ఎక్కువగా.. పాలకొండ, నరసన్నపేట గ్రామానికి చెందిన వారున్నట్లు అధికారులు తెలిపారు.

## బిసిల అబ్యున్నతికే జనగణన కోరుతూ తీర్మాణం

ఉండేదని అన్నారు. చివరకు కుప్పం ప్రజలు కూడా తిరస్కరించడంతో ఇక అదికారం అసాధ్యమన్న సత్యం ఆయనకు బోధపడిందని అన్నారు. దీనికి తోడు మరోవైపు నిష్ప్రయోజకుడైన పుత్రరత్నం. ఆ నిస్పృహతోనే రోదన అని దీనికి పరిష్కారం లేదని ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు.

# పరవాడలో ఒటియస్ పత్రాలు అందజేత

## ముఖ్య అతిథిగా హౌసింగ్ జెసి కల్పనాకుమారి హాజరు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామపంచాయతీ సచివాలయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం(ఓ.టి.ఎస్) అమలు,పర్యవేక్షణ పరిశీలన నిమిత్తము విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ హౌసింగ్ కల్పనా కుమారి పాల్గొని 10వేల రూపాయలు చెల్లించి గృహహక్కు పొందిన లబ్ధిదారులకు హక్కు పత్రాలను, రుణ చెల్లింపు పత్రాలను అందచేశారు. అనంతరం ఓ.టి.ఎస్ పథకం అమలు మందకొడిగా సాగుతుందని సదరు పథకం గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి పథకం అమలు వేగవంతం చేయాలని సూచించారు.

కేవలం10వేల రూపాయలు చెల్లించడం వలన అప్పటివరకు ఎంత రుణం వున్నా అది మాఫీ అవుతుందని,కేవలం ఒక్క రూపాయి ఫీజు తో మీ ఇంటి యొక్క హక్కుపత్రాన్ని రిజిస్ట్రేషన్ దస్తావేజు తో ప్రభుత్వం అందిస్తు న్నందున ఈ సదావకాశాన్ని లబ్దిదారులకు వివరించి ఓ.టి.ఎస్ పథకం వేగవంతానికి చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల ను కోరారు.

ఈ కార్యక్రమంలో ఎం.పి.పి పైల వెంకట పద్మ లక్ష్మీ,మండల ప్రత్యేక అధికారి సి.హెచ్.రాజు,ఎం.డి.ఓ హేమ సుందర్రావు, ఎమ్మార్వో బి.వి.రాణి, పరవాడ ఇఒఆర్ డి పద్మజ, సర్పంచ్ సిరి పురపు అప్పలనాయుడు, వైస్ ఎం.పి.పి బంధం నాగేష్, ఎం.పి.టి.సి పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు,వైస్ సర్పంచ్ బండారు రామారావు, పైల హరీష్,రెడ్డి శ్రీను, హౌసింగ్ డిఇరాజు ,హౌసింగ్ ఎఇ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన భీమిలి వారపత్రిక ద్వితీయ వార్షికోత్సవం

## ప్రోమో ఆవిష్కరించిన మంత్రి



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : మన భీమిలి వారపత్రిక ద్వితీయ వార్షికోత్సవం మరియు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న బీచ్ బ్లాక్ లో ఈ నెల 26వ తేదీన ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు మన భీమిలి వారపత్రిక ఎడిటర్ రాజేటి బసవ కృష్ణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవిడ్ సమయంలో విశిష్ట సేవలందించిన వంద మంది కోవిడ్ వారియర్స్ కు అవార్డులు అందించనున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి ప్రోమోను మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనతికాలంలోనే మనభీమిలి వారపత్రిక ప్రజాధారణ పొందిందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్య భూమిక పోషించిందని అన్నారు. ఈ సందర్భంగా పత్రిక యాజ మాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోవిడ్ సమయంలో కృషి చేసిన వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రధానం చేయడం వల్ల కోవిడ్ వారియర్స్ లో సేవాభావం మరింత పెరిగుతుందనీ అన్నారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ రంగాలనుండి కోవిడ్ సమయంలో సేవ చేసినవారిని గుర్తించి సత్కరించటం హర్షించ దగ్గ విషయమనీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మనభీమిలి వారపత్రిక ఎడిటర్ రాజేటి బసవ కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

# వృద్ధులకు స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ చేయూత ఉపకరణాలు పంపిణీ



వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాస్తవ చేతులమీదుగా వాకింగ్ స్టాండ్స్, వాకింగ్ స్టిక్స్ అందజేత

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వన్టౌన్లో ఉన్న వివేకానంద అనాథ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు స్నేహ సంధ్య ఏజ్ కేర్ పౌండేషన్ చేయూత అందించింది. ప్రముఖ సంఘ సేవకులు, వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాస్తవ చేతులమీదుగా వాకింగ్ స్టాండ్స్, వాకింగ్ స్టిక్స్ ను అందజేసింది. సంఘ సేవకులు కాళ్ల కొండమ్మ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఘనంగా అన్నదానం జరిగింది. స్నేహ సంధ్య ఏజ్ కేర్ పౌండేషన్ సేవలు..ఎంతో అమూల్యమైన వని ద్రోణంరాజు శ్రీవాత్సవ కొని యాడారు.

వివేకానంద అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందు తున్న వృద్ధులకు స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వైద్య బృందం ప్రతీ నెల ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, నెలరోజులూ సరిపడు మందులను ఉచితంగా అందించడం అభినందనీయమని ప్రశంసించారు. బండారు గజపతి స్వామి, కొండమ్మ తదితరులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు,

# జగదీష్ గృహ నిర్బంధం



అనకాపల్లి (విజయభాను న్యూస్) : అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్‌ను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు చేపట్టిన నిరసన కార్యక్రమానికి హాజరయ్యేందుకు సిద్ధమవుతున్న జగదీష్‌ను అనకాపల్లి పోలీసులు నిర్బందించారు. బయటకి వెళ్లకుండా, ఇద్దరు కానిస్టేబుళ్లను కాపలా ఉంచారు. ఈ సందర్భంగా విలేకర్లతో జగదీష్ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణిని ఉద్దేశించి, శాసన సభ్యులు అనుచిత వ్యాఖ్యాలు చేసిన, సందర్భంగా నర్సీపట్నంలో అయ్యన్నపాత్రులు నాయకత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అక్కడకు వెళ్లకుండా, తనను పోలీసులు నిర్బందించడం అన్యాయమన్నారు. అరచేయి అడ్డం పెట్టి సూర్యకాంతిని ఆపలేరని, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రజా వ్యతిరేక విదానాలపై తెలుగుదేశంపార్టీ చేపట్టిన ప్రతికార్యక్రమాన్ని పోలీసులతో అనిచివేయాలని, చూడడం తగదన్నారు.

తెలుగుదేశంపార్టీని చూసి ప్రభుత్వం ఎంత భయ పడతుందో ఈసంఘటనే నిదర్శనమన్నారు. పైశాచిక ఆనందాన్ని పొందుతున్న మంత్రులు, శాసన సభ్యులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# అప్పన్న హుండీ లెక్కింపు 1 కోటి 4 లక్షల 85 వేల ఆదాయం





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో హుండీ ల లెక్కింపు కార్యక్రమం బుధవారంనాడు ఆలయ ఈఓ విఎంవి సూర్యకళ ఆధ్వర్యంలో చేపట్టారు.

భక్తులు స్వామికి 23 రోజులకు గాను నగదు రూపంలో 1కోటి 4లక్షల 85 వేల 11 రూపాయలు సమర్పించ గా బంగారం 0.071.430గ్రాములు వెండి 9 కేజీ ల 800 గ్రాములు పలు దేశాలకు చెందిన కరెన్సీ భక్తులు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు దారి మళ్లింపుపై

# సర్పంచులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు తమకు న్యాయం చేయాలని వినతి



పాడేరు (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించడం పై పంచాయితీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నత అధికారులకు ఫిర్యాదు విన్నపం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన 14, 15, ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించడం పై సర్పంచ్ వ్యవస్థకు మొండిచేయి చూపిస్తున్నారని వెంటనే ఆ నిధులను సర్పంచుల ఖాతాల్లో జమ చేయాలని గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిధులను దారి మళ్లించడం పై స్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ని ,సబ్ కలెక్టర్ ను ,డీఎల్ పి ఓ ను కలిసి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. గిరిజన ప్రాంతంలో గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను తమకు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోవాలని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారకపోతే గ్రామ సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నం చేస్తే సర్పంచ్ ల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి స్పందించి కేంద్రం గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాడేరు మండల సర్పంచ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు దారి మళ్లింపుపై

# సర్పంచులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు

## తమకు న్యాయం చేయాలని వినతి....



పాడేరు (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించడం పై పంచాయితీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నత అధికారులకు ఫిర్యాదు విన్నపం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన 14, 15, ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించడం పై సర్పంచ్ వ్యవస్థకు మొండిచేయి చూపిస్తున్నారని వెంటనే ఆ నిధులను సర్పంచుల ఖాతాల్లో జమ చేయాలని గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిధులను దారి మళ్లించడం పై స్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ని ,సబ్ కలెక్టర్ ను ,డీఎల్ పి ఓ ను కలిసి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. గిరిజన ప్రాంతంలో గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను తమకు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోవాలని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారకపోతే గ్రామ సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నం చేస్తే సర్పంచ్ ల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ,జగన్మోహన్ రెడ్డి స్పందించి కేంద్రం గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల సర్పంచ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో అనకాపల్లి విద్యార్ధుల ప్రతిభ



అనకాపల్లి (విజయభాను న్యూస్) : కరీంనగర్‌లో జరిగిన 6వ జాతీయ ఓపెన్ కరాటే పోటీలలో అనకాపల్లి విద్యార్థులు తమ సత్తాను చాటారు. కరాటే విద్యార్థులు టి.ఈశ్వరరావు, మంగళదీక్షిత్ కుమార్ బుద్ధ శసంక, చిన్ని చరిత విజయాలు సాదించారు. కాకర శివ, వై. మోహన్ శ్రీనుకు గ్రాండ్ ఛాంపియన్ షిప్ నగదు బహుమతి లభించింది. ఎం. దినేష్, ఎం. నాయుడు, వై. మోహన్, ఎస్. దివ్య పూజిత భవానీ, దేవి, కోమలి, ఇంద్ర కుమార్, వివిధ విభాగాలలో ప్రధమ స్ధానాలు పొందారు. సాయిలోహిత్ యస్వంత్ సాయి, దుర్గ నారాయణ ద్వితీయ స్ధానాలు సాధించారు. వీరిని అనకాపల్లి పార్లమెంట్‌రీ నియోజక వర్గం వైసీపీ పరిశీలకులు దాడి రత్నాకర్ అభినందించారు. రింగ్‌రోడ్‌లోని ఆయన కార్యాలయానికి విచ్చేసిన విద్యార్ధులతో ఆయన మాట్లాడారు. భవిష్యత్‌లో మరిన్ని పధకాలు సాదించాలని, అనాకపల్లికి మంచిపేరు తీసుకురావాలని, రత్నాకర్ ఆకాంక్షించారు.

## గుర్తుతెలియని మృతిదేహం లభ్యం

## వివరాలు తెలిసిన వారు పరవాడ పియస్ ను సంప్రదించండి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ ఫార్మా సిటీ లో నిరూప ఎంటర్ ప్రైజేస్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది అని పరవాడ పోలీసు స్టేషన్ రైటర్ వర్మ తెలిపారు.ఈ ఘటనపై పరవాడ పోలీసు స్టేషన్ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.సదరు వ్యక్తి వివరములు తెలిసిన వారు పరవాడ పోలీసు స్టేషన్ పోన్ నెంబర్ 08924247233 లేదా స్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ సెల్ నెంబర్ 9440796038 కు తెలియజేయాలానీ స్టేషన్ రైటర్ వర్మ కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

## మహిళా సమానత్వం

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవ నీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

# ముగిసిన ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్.. ఎడ్‌సెట్, లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: తెలంగాణలో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయింది. ప్రత్యేక విడత కౌన్సెలింగ్ సీట్లను ఇవాళ కేటాయించారు. కన్వీనర్ కోటాలో 57,177 ఇంజినీరింగ్ సీట్లు భర్తీ కాగా, ఇంకా 22,679 సీట్లు మిగిలిపోయాయి. ఈడబ్ల్యూఎస్‌కోటాలో 4,674 సీట్లను కేటాయించారు. కంప్యూటర్, ఐటీ కోర్సుల్లో 90శాతానికి పైగా సీట్లు భర్తీ అయ్యాయి. ఫార్మా కోర్సుల్లో ఎంపీసీ అభ్యర్థుల కోటాకు స్పందన కరవైంది. కేవలం 177 బీఫార్మసీ, 223 ఫార్మ్ డీ సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. సీట్లు పొందిన వారు ఈనెల 26వ తేదీ లోగా కళాశాలల్లో చేరాలని ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ నవీన్‌మిత్తల్ తెలిపారు. కళాశాలల్లో ధ్రువపత్రాల జిరాక్స్ మాత్రమే ఇవ్వాలని చెప్పారు. టీసీ మాత్రమే ఒరిజినల్ ఇవ్వాలని కన్వీనర్ స్పష్టం చేశారు.

లాసెట్, పీజీఎల్ సెట్ కౌన్సెలింగ్ షెడ్యూలు విడుదల..

- నవంబరు 27 నుంచి డిసెంబరు 6 వరకు ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాల పరిశీలన.
- డిసెంబరు 11 నుంచి 13 వరకు వెబ్ ఆప్షన్లు.
- డిసెంబరు 17న ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం సీట్ల కేటాయింపు.
-డిసెంబరు 27 నుంచి ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం తరగతులు.

**ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూలు ఖరారు..**

- డిసెంబరు 1 నుంచి 8 వరకు ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాల పరిశీలన.
- డిసెంబరు 18 నుంచి 20 వరకు వెబ్ ఆప్షన్లు.
- డిసెంబరు 24న బీఈడీ సీట్ల కేటాయింపు.
- డిసెంబరు 30 నుంచి బీఈడీ తరగతులు.

**డిగ్రీ ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు..**

-ప్రత్యేక విడతలో 38,441 మందికి డిగ్రీ సీట్లు కేటాయింపు. - నవంబరు 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి కాలేజీల్లో చేరాలి.

-నవంబరు 27 నుంచి 29 వరకు ఇంట్రా కాలేజీ వెబ్ ఆప్షన్లకు అవకాశం.

- నవంబరు 30న ఇంట్రా కాలేజీ సీట్ల కేటాయింపు.
- నవంబరు 30 నుంచి డిసెంబరు 2 వరకు స్పాట్ అడ్మిషన్లు.

# బాధిత కుటుంబాలకు రూ.4లక్షల పరిహారం ఇవ్వాల్సిందే..! కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్



దిల్లీ: దేశంలో చోటుచేసుకున్న కొవిడ్ మరణాలపై వాస్తవ సమాచారం ఇవ్వడంతో పాటు కొవిడ్‌తో మరణించిన ప్రతి బాధిత కుటుంబానికి రూ.4లక్షల చొప్పున పరిహారం అందించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. 'కొవిడ్ మరణాలపై వాస్తవ సమాచారాన్ని బహిర్గతం చేయడంతోపాటు ప్రతి బాధిత కుటుంబానికి రూ.4లక్షల పరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. బాధిత కుటుంబాల బాధలను తగ్గించేందుకు వారికి కచ్చితంగా నష్ట పరిహారాన్ని అందించాలి' అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గుజరాత్‌లో కొవిడ్ బాధిత కుటుంబాలు పడుతోన్న కష్టాలను వివరిస్తూ రూపొందించిన వీడియోను ట్విటర్‌లో షేర్ చేసిన ఆయన.. అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఇప్పటికీ పరిహారం అందలేదని ఆరోపించిన ఆయన.. దేశంలోనే 'గుజరాత్ మోడల్' ఉత్తమమైందంటూ భాజపా నాయకులు చెప్పుకోవడంపై మండిపడ్డారు.

**10వేలు కాదు 3లక్షల మంది మృత్యువాత..**

'గుజరాత్ మోడల్ అంటూ గొప్పగా చెప్పుకునే ప్రభుత్వంలో.. కొవిడ్ విజృంభణ సమయంలో బాధితులకు కనీసం ఆస్పత్రి పడకలు, వెంటిలేటర్లు దొరకలేదు. ఆస్పత్రిలో వారికి సహాయం చేయాల్సిన సమయంలో వారికి ప్రభుత్వం అండగా నిలవలేదు. అంతేకాకుండా ఆస్పత్రి ఖర్చులతో బాధిత కుటుంబాలు రూ.10-15 లక్షల చొప్పున నష్టపోయినప్పటికీ వారికి పరిహారం ఇచ్చి ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదు' అని ఆ వీడియో ద్వారా ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో కొవిడ్ కారణంగా 10వేల మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారని రాష్ట్రప్రభుత్వం చెబుతున్నప్పటికీ దాదాపు 3లక్షల మంది మరణించారనేది వాస్తవమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి కొవిడ్‌తో మరణించిన వారి సమాచారాన్ని తమ కార్యకర్తలు సేకరించినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం కొవిడ్ బాధితులకు రూ.50వేలు మాత్రమే అందిస్తున్నారని.. మరో మూడు లక్షల రూపాయలను వారికి అందించాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**విమానాలు కొనడానికి డబ్బులుంటాయ్.. కానీ..,**

ఈ సందర్భంగా ప్రధాని కోసం కొన్న విమానాలపైనా కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి కోసం ప్రత్యేక విమానాలు కొనడానికి రూ.8500 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వానికి.. కొవిడ్ బాధితులకు పరిహారం ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకపోవడం శోచనీయమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో కొంతమంది పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పన్ను నుంచి మినహాయింపు కల్పించారని ఆరోపించిన ఆయన.. దేశవ్యాప్తంగా కొవిడ్‌తో మృతి చెందిన లక్షల మంది బాధిత కుటుంబాలకు రూ.4లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

# ఈ ఏడాది చివరికల్లా అంతర్జాతీయ విమాన ప్రయాణాలు సాధారణ స్థితికి..!

దిల్లీ: అంతర్జాతీయ విమాన కార్యకలాపాలు ఈ ఏడాది చివరి నాటికి సాధారణ స్థితికి వస్తాయని కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు బుధవారం విమానయాన శాఖ కార్యదర్శి రాజీవ్ బన్సల్ వెల్లడించినట్టు ఓ మీడియా సంస్థ పేర్కొంది. కొవిడ్ మహమ్మారి కారణంగా గతేడాది లాక్‌డౌన వేళ.. అంతర్జాతీయ విమానప్రయాణాలకు అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని తరలించేందుకు, అత్యవసర సరకులు, ఔషధాల సరఫరాకు మినహా మిగతా విమాన సేవలు నిలిచిపోయాయి. అయితే కేసులు తగ్గుముఖం పట్టడం, టీకా కార్యక్రమం సజావుగా సాగుతుండటంతో ఆంక్షల్లో సడలింపులు వచ్చాయి. అంతర్జాతీయ విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చే ప్రక్రియపై కేంద్రం యోచన చేస్తోందని గత వారం ఆ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. ప్రపంచంలో పౌర విమానయాన రంగంలో భారత్ స్థానాన్ని తిరిగి పొందేందుకు సురక్షిత వాతావరణంలో కలిసికట్టుగా పనిచేయాలనుకుంటున్నట్లు చెప్పారు. మరోపక్క గత నెల నుంచి దేశీయంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అలాగే అంతర్జాతీయ విమాన ప్రయాణాలను పునఃప్రారంభించే ప్రక్రియలో భాగంగా పర్యాటక వీసాలను తిరిగి మంజూరు చేస్తామని గతనెల కేంద్రం ప్రకటించింది. దానిలో భాగంగా ఈ నెల 15 నుంచి వాటిని జారీ చేస్తోంది.

## సమయం (కవి సమయం)

## భూతల స్వర్గం

వీడొక్కడు- వాడొక్కడు
అతనొక్కడు - ఆమొక్కటి
అల్లాడొక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కొక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకొక్కడు వాడే;
ఆ, భగవంతుడొక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడొక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మధ్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడొక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంకొకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిపై;
ఆడే తోళ్లు బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిపై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడొక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

# పంచాంగం

మాసం : కార్తీక; తిథి: షష్ఠి రా.11.53; పుష్యమి మ.3.20; వ.తె.4.49 ల | గురువారం 25-11-2021

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

# అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



**అయ్యప్ప ఎవరు..!**

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విషప్రభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చెప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

**అయ్యప్ప చరిత్ర**

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందుకుంటున్నాడు.

## వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘ అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో

# కొత్తగా నియమించబడిన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేత



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మన ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం సంబంధించిన నియోజకవర్గ కమిటీని నియోజకవర్గం అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన భీమిలి నియోజకవర్గం సంబంధించిన రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ నగరం మహారాజా ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపకులు మానస ట్రస్ట్ నిర్వాహకులు విజయ నగరం మహారాజు వంశస్థులు ఇటువంటి జిఎల్ఎం రాజు, అలాగే సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ పాల్గొని కొత్తగా నియమించబడిన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆలేటి హేమలత, ఎడిషనల్ జనరల్ సెక్రటరీ కోట రమేష్, సలహాదారు సిటీ మోటార్స్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి పిల్ల అప్పారావు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి పి.సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు. భీమిలి నియోజకవర్గం అధ్యక్షులుగా పి.రామకృష్ణ, కార్యదర్శిగా ఎం.ఆనంద్ రావు, ఉపాధ్యక్షులుగా జి.శ్రీనివాసరావు, జాయింట్స్ కార్యదర్శిగా జి.త్రినాధరావు, నిర్వహణ కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు, కె.హరి బాబు, టి.భీమా రావు, పి.శివ, పి.త్రినాధరావు, కోశాధి కారిగా నాయుడుని నియ మిస్తూ నియామక పత్రా లను అందజేయడం జరిగింది.



# పరవాడలో ఆలయాలుకు పైలా కుటుంబీకులు ధన సహాయం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మేజర్ పంచా యతీ మాజీ సర్పంచ్ పైల ఉమాదేవి మరియు వారి సోద రులు, సోదరీమణులు అందరూ కలిసి వారి తల్లి దండ్రులు అయినటు వంటి రాజమండ్రి వాస్త వ్యులు కీ.శే గోగాడ నాగేశ్వర రావు, అచ్చి య్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం గా పరవాడ గ్రామంలో ఉన్నటువంటి ఆలయముల అభివృద్ధి కొరకు వినియోగిం చమని శ్రీ దుర్గమాంబ ఆలయంకు 10,000/-రూ ,శ్రీ పైడిమాంబ అమ్మవారి ఆలయంకు 10,000/-రూ ,శ్రీ నూకాంభిక ఆలయంకు 10,000/-రూ, శ్రీ మరిడిమాంబ ఆలయంకు 5,000/-రూ, శ్రీ శివాలయం ఆలయంకు 5,000/-రూ, శ్రీ రామాలయం ఆలయంకు 5,000/-రూ వెరసి రూ.45,000/ రూపాయలు ధనసహాయం చేశారు.

ఈ యొక్క ధనసహాయాన్ని పరవాడ మండల ఎమ్ పి పి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనువాసరావు మరియు సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు చేతుల మీదుగా ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ పైల హరీష్,మాజీ ఆర్ ఇ సి యస్ చైర్మన్ చల్లా కనకారావు, రెడ్డి శ్రీనువాసరావు, బొద్దపు అయ్యబాబు, సిరపురపు సన్యాసినాయుడు, చుక్క కనకరాజు బొంకుల దిబ్బ యూత్ సభ్యులు పైల పైడింనాయుడు,రొంగలి అయ్యబాబు,గండి వాసు,ఆలయాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన పిల్లలను పరామర్శించిన

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్భ నర్సింగరావు





**పాడేరు కస్తూర్బా స్కూలులో ఆహరం కలుషితం కావడంచేత అస్వస్తతకు గురైన పిల్లలను పరామర్శించి, మెరుగైన వైద్యం అందుతున్నదా లేదా అని ఆరా తీసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మరియు ఎ.పి.మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్భ నర్సింగరావు**

పాడేరు (విజయభాను న్యూస్) : సంఘటన జరిగేనాటికి అసెంబ్లీ సమావేశాలలో నున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారు,వృత్తిరిత్యా టిచరుగా పనిచేసి ఉండటం, పిల్లలన్నా, విద్యన్న ఎక్కువ మక్కువ కలిగిఉండటం చేత, అమరావతి నుండి పాడేరు వచ్చిన వెనువెంటనే,నేరుగా కస్తూరిబా స్కూలుకు వెళ్లి, హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన పిల్లలను కలిసి, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. స్కూల్ వార్డెన్ చెప్పి కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వమని, పదార్థాలు వేడిగా ఉండేలా, తాజావి మాత్రమే పెట్టమని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే చర్యలు కటినంగా ఉంటాయని హెచ్చరించారు. తదుపరి జిల్లా ఆసుపత్రికి వెళ్లి , అక్కడ ఉన్న పిల్లలను కలిసిఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యం అందుతున్న తీరును పరిశీలించారు.వైద్య సిబ్బందికి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

ఎప్పటికప్పుడు పరిస్థితిపై తెలియజేయాలని, అవసరమైతే విశాఖపట్నం కె.జి.హెచ్ కి తీసుకువెళ్ళడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.స్కూల్ లో ఉన్న పిల్లలకు, ఆసుపత్రికి వెళ్ళిన పిల్లలకు పళ్ళు, బ్రెడ్, బిస్కెట్స్ పంపించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల సర్పంచ్ లు, ఎం.పి.టీ.సీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ పారిశుధ్య కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న పంచాయతీ పారిశుద్య కార్మికులు

గొలుగొండ (విజయభాను న్యూస్) : పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించి, ప్రభుత్వం పెంచిన వేతనాలును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం గొలుగొండ మండలం ఎంపిడిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ గొలుగుండ మండలంలో 8 నెలలు నుండి 18 నెలలు కార్మికల వేతనాలు బకాయిలు ఉన్నాయన్నారు. సకాలంలో వేతనాలు చెల్లించక కార్మికులు కుటుంబ పోషనకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రాణాలు తెగించి ప్రజల ఆరోగ్యం కాపాడుతున్నా పారిశుద్ధ్య కార్మికలకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ పేరుతో వేల కోట్లు రూపాయలు ప్రచారానికి ఖర్చు చేస్తున్నారు తప్పా కార్మికులకు వేతనాలు చెల్లిండం లేదన్నారు. కావున వేతనాలు చెల్లించేంత వరకు కార్మికలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితి పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు ఎం.అప్పారావు, ఎం.దేవత, అర్జున్, దేవుడు, వై.రాజు తదిరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని అన్న ప్రసాదానికి

# 1,01116/- రూ॥లు విరాళం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి నిత్య అన్నప్రసాదం పథకంనకు బుధవారం విశాఖ పట్నం నకు చెందిన మంతా వెంకట సుబ్బారావు లక్ష్మీ సో దమ్మ దంపతులు వారి కుమారుడు మంతా సుబ్రమణ్య విశ్వనాథ్ శ్రీమతి కామేశ్వరి సంతోష దీప్తి దంపతుల పేరుమీద అన్నదానము జరిపించుటకు రూ. 101116/- రూపాయలు క్యాష్ రూపేణా విరాళంగా అందించారు వారికి ఇఓ ఎం.వి.సూర్యకళ వారి చేతుల మీదుగా అన్నదానం భాండు అందించారు వారికి శ్రీ స్వామివారి దర్శనం వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

## జగనన్న గృహ హక్కు పథకం క్రింద

# పదివేల రుసుము వసులు సరికాదు

## సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సురేంద్ర డిమాండ్



అరకులోయ (విజయభాను న్యూస్) : కోలాపూట్ పంచాయితీ పరిధిలోగల గ్రామాల్లో బుధవారం పర్యటించిన జెడ్పిటిసి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లో సురేంద్ర పర్యటించిన భాగంగా కోలాపూర్ పంచాయితీ కేంద్రంలో లబ్ధిదారులతో ధర్నా నిర్వహించారు 2006 నుంచి ప్రభుత్వం గిరిజన పేదలకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి గృహాలకు ప్రస్తుత పరిస్థితిలో కరోనా కారణంగా కుటుంబ పోషణ గడపడానికి ఆంటీ అవకాశాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న సమయంలో జగనన్న గృహ పథకం కింద వసూలు చేయడం కాదని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా గృహ పథకం కింద హక్కు పత్రం మంజూరు చేయాలన్నారఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు వార్డు మెంబర్లు పంచాయతీ సర్పంచ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ నిధులను

## అక్రమంగా తీసుకోవడాన్ని ఖండిస్తూ నిరసన దీక్ష



పాడేరు (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తీసుకోవడాన్ని ఖండిస్తూ మతం పంచాయతీ సర్పంచ్ మతం శాంత కుమారి స్వగృహం లో ఒక రోజు నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ మతం శాంత కుమారి మాట్లడుతూ పంచాయతీ సర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులకు కనీసం సమాచారం ఇవ్వకుండ పంచాయతీ అభివృద్ధి కై కేంద్ర ప్రభుత్వం సుమారు 15 లక్షల రూపాయలు ఇస్తే దానిని రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతా లోకి జమ చేసుకోవడాన్ని తీవ్రంగా కండిస్తున్నామని ,పంచాయతీ లను ఎంతో గొప్పగా అభివృద్ధి చేస్తారని ప్రజలు తమని గెలిపిస్తే ,కనీస మౌలిక సదుపాయాలు కలిపించలేక సర్పంచ్ లు అందరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు ,వీరికి మద్దతుగా బీజేపీ జిల్లా నాయకులు నిరసన లో పాల్గొన్నారు అనంతరం అరకు పార్ల మెంట్ అధ్యక్షులు పాంగి రాజారావు ,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు మాట్లాడుతు ఎన్నికల ప్రచారంలో అన్నొస్తున్నాడు ,అన్ని మంచి రోజులొస్తాయి అని నేను ఉన్నాను నేను విన్నాను అని చెప్పి నేడు అధికారం లోకి వచ్చి కనీసం పంచాయతీ భవనాలకు సున్నం కూడా వెయ్యలేక పోయారని ఎద్దేవా చేశారు ,గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14 మరియు 15 ఆర్థిక సంఘం నిధులు తక్షణమే వారి వారి పంచాయతీ ఖాతాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ ,వెంటనే నిధులు పంచాయతీ లకు జమ చెయ్యక పోతే రాబోయే రోజుల్లో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు సల్ల రామకృష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రావు యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి మత్స్య కొండ బాబు ,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేష్ ,బీజేపీ ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కురుస రాజారావు ,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు తంగుల సత్యవతి, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర ,కొర్ర ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పలు చోట్ల గంజాయి తోటలు ధ్వంసం

సీలేరు : ఆంధ్ర - ఒడిశా సరిహద్దులోని 30 ఎకరాల్లో గంజాయి తోటలను ఒడిశా పోలీసులు ధ్వంసం చేశారు. కుమ్మరి గూడ, దొర గూడ గ్రామ అటవీ ప్రాంతాల్లో ఎక్సైజ్ పోలీసులతోపాటు ఒడిశా సివిల్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఇప్పటికైనా గిరిజనులు గంజాయి పంటల సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు.

# సమగ్ర ప్రణాళికతోనే మాధవధార ఆలయాల అభివృద్ధి

- పురాతన కాలం నాటి ధ్వజస్తంభం మార్చుకోవాల్సిందే
- శివాలయం దిట్టం పెంచితేనే భక్తులకు ప్రసాదం
- ఆలయాలను సందర్శించిన సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు







విశాఖపట్నం (విజయభాను న్యూస్): సమగ్ర ప్రణాళికతోనే మాధవధార ఆలయాల సముదాయం అభివృద్ధికి మరింత అవకాశం కలుగుతుందని సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు అభిప్రాయపడ్డారు.సింహచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహ స్వామి అనుబంధ దేవాలయాలైన వేణుగోపాల స్వామి ఆలయం, శివాలయం, మాధవస్వామి ఆలయాల సముదాయాలను బుధవారం ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు,దశమంతుల మాణిక్యాలరావు, ఎస్‌కె రత్నం, యండమూరి వెంకట్రావు, మురళీకృష్ణలు పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల ప్రాంగణంలో ప్రస్తుతం భక్తులకు అమలు చేస్తున్న సదుపాయాలను వీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఇదే సమయంలో కొన్ని సమస్యలను గుర్తించడం జరిగిందని ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. అందరి తరుపున శ్రీనుబాబు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ వేణుగోపాల స్వామి ఆలయంలో 1995లో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. లోపల కర్ర పాడైపోవడంతో ప్రస్తుతం వంకరటింకరగా ఉందన్నారు. తక్షణమే మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటు ఆల యం వంటగది తలుపు పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏమాత్రం లేదన్నారు. గతంలో రెండుమార్లు హుండీల దొంగతనం జరిగినప్పటికీ సీసీ కెమెరాలు పనితీరు మాత్రం మెరుగుపడలేదని గుర్తించామన్నారు. పక్కనే ఉన్న శివాలయంకు ఇస్తున్న దిట్టం ఎంత మాత్రం సరిపోవడం లేదని భావిస్తున్నామన్నారు. 826 గ్రాములు నూనె ఇవ్వడంతో ఆలయంలో దీపారాధనకే సరిపోవడం లేదని, ప్రసాదానికి సరుకులు చాలడం లేదని, చివరకు గ్యాస్ సిలిండర్ సదుపాయం లేక అక్కడ సిబ్బంది అవస్థలు పడుతున్నట్లు గుర్తించామన్నారు. ఇక వేణుగోపాల స్వామి, శివాలయాలకు దాతల సహకారం తీసుకుంటే ఎంతో మంది ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే మాధవధార నుంచి సింహచలం వెళ్లే మెట్ల మార్గం కొంత వరకూ సంతృప్తికరంగా ఉందన్నారు. పారిశుద్ధ్యం కూడా మెరుగ్గా ఉందన్నారు. ఇక్కడ గోధారను సంరక్షించుకోవడంతో పాటు, ఆకతాయాల నుంచి రక్షణ కల్పించే విధంగా ఆలయ అధికారులు చర్యలు చేపట్లాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో దాతలు ఏర్పాటు చేసిన మొక్కలను ప్రత్యేక ఆహ్వానితులు నాటారు. మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉన్న నేపథ్యంలో సింహచలం దేవస్థానం అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి మరిన్ని మౌలికసదుపాయాలు కల్పిస్తే భక్తులు ప్రశంసలు పొందటానికి అవకాశం కలుగుతుందన్నారు. తాము పరిశీలించిన అన్ని విషయాలను ట్రస్టుబోర్డులో చర్చించడంతో పాటు, ఈవోకి లిఖితపూర్వకంగా నివేదిస్తామన్నారు.ప్రభుత్వం తమకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో భాగంగా సింహాచలం అప్పన్న ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను పరిశీలించి తమ వంతు సలహాలు,సూచలను అందిస్తామన్నారు. ఇప్పటికే గత వారం కొన్ని ప్రాంతాలను పరిశీలించామని అన్నింటిని ఒకేసారి ఆలయ ఈవో ఎంవి సూర్యకళకు నివేదిస్తామన్నారు. భక్తులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని, ఇదే సమయంలో దేవాలయాలను మరింత అందంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ కు గాయాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్): : రోడ్డు ప్రమాదంలో మహిళ కు గాయాలయ్యాయనీ పోలీసులు తెలిపారు. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం డెంకాడ మండలం, వల్లూరు గ్రామానికి చెందిన నమ్మి రాములమ్మ భీమిలి మండలం, తొట్లకొండ వద్ద ఉన్న రెస్టారెంట్ లో పని చేసుకుంటుంది.కాగా పనికి వెళ్ళి సాయంత్రం తిరిగి వద్దామనీ రోడ్డు దాటుతుండగా కారు రాంగ్ రూటులో వచ్చి ఆమెను ఢీకొనడంతోఆమె పడిపోవడంతో ఆమె కుడికాలికి తీవ్రంగా గాయాలయ్యాయి. దాంతో క్షతగాత్రురాలను కారు డ్రైవర్, హెూటల్ లో పనిచేసే వ్యక్తి గీతం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్ళారనీ పోలీసులు తెలిపారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చెకుముకి పోటీలలో ప్రధమ స్థానం సాధించిన
# సత్యసాయి విద్యా విహార్



అన్నవరం (విజయభాను న్యూస్):తూర్పుగోదావరి జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులు ఇటీవల యుటిఎఫ్ మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీలలో ఎమ్.మణికంఠ,వై.హర్షిత,బి.షాలిని ప్రధమ స్థానం సాధించారు.వీరిని మండల విద్యాశాఖ అధికారి ఎస్.వి.రమణ, పాఠశాల కరస్పాండెంట్ జి.హరిప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు టి.శివకుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

## కెజీబివి ని సందర్శించిన
## జిల్లా సమగ్ర శిక్ష అధికారిణి వి.శైలజాదేవి



భీమునిపట్నం (విజయభాను న్యూస్): స్థానిక గొల్లల పాలెం లో ఉన్న కెజీబివి ను జిల్లా సమగ్ర శిక్ష అధికారిణి వి శైలజా దేవి సందర్శించారు. దీనిలో భాగంగా కెజీబి లో వాటర్ టాంక్ కిచెన్ వాష్ రూమ్ లని చెక్ చేశారు. పిల్లలతో ఆమె మాట్లాడుతూ వసతులు సౌకర్యాలూ గురుంచి అడిగారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కె గ్రెస్ లిల్లీ మరియు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# మండలి రద్దుపై మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆరోపణ



భీమునిపట్నం (విజయ భాను న్యూస్): మాట తప్పను - మడమ తిప్పను అని గొప్పలు చెప్పిన ముఖ్య మంత్రి ప్రతీ విషయంలోను ద్వంద్వ వైఖరి అవలంబిస్తూ గాడి తప్పుతున్నారని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఎద్దేవా చేశారు.

స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ శాసన మండలికి ఎటువంటి ప్రజా ప్రయోజనాలు లేవని, దీనిపై డబ్బు ఖర్చు చేయడం శుద్ధ దండగని, ఏడాదికి 60 కోట్ల రూపాయలు మండలి కోసం ఖర్చు అనవసరమని, అందుకే మండలిని రద్దు చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు ఎందుకు శాసన మండలి రద్దు విషయాన్ని వెనక్కి తీసుకుంటున్నారని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలి రద్దుపై 2020 జనవరి 27వ తేదీన శాసనసభలో కూడా తీర్మానం ప్రవేశ పెట్టారని, కేంద్రానికి కూడా శాసనసభ తీర్మానం కాపీని పంపించారని అన్నారు. మండలిపై పెద్ద పెద్ద మాటలు చెప్పిన ముఖ్యమంత్రి, మాట తప్పను మడమ తిప్పను అని చెప్పిన జగన్ రెడ్డి ఎందుకు రోజుకో నిర్ణయంతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు.ప్రతిపక్ష పార్టీ అయిన టీడీపీకి మెజారిటీ ఉందని, ప్రభుత్వ ద్వంద్వ వైఖరి ఆటలకు చెక్ పెడుతున్నారని నాడు మండలిని రద్దు చేస్తున్నామని చెప్పిన ముఖ్య మంత్రి, నేడు మండలిలో మెజారిటీ వచ్చేసరికి రద్దు నిర్ణయం వెనక్కి తీసు కున్నారని అన్నారు. ఇదేనా రాజనీతి అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర రాజధాని అమరావతిని కాదని మూడు రాజధానులు అని చెప్పి, ఇప్పుడు మూడు రాజధానుల బిల్లు వెనక్కి తీసుకున్నారని అన్నారు. పేదలకు ఇంటి స్థలాల కోసం కేటాయించిన అసైన్డ్ భూముల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారు లను గందరగోళానికి గురిచేసిందని అన్నారు. ఇలా అధికారంలోకి వచ్చిన తరువాత మాటా - మడమా.. రెండూ తిప్పారని అన్నారు. హేతుబద్ధత లేకుండా తీసుకువచ్చిన 3 రాజధానుల బిల్లును శాసన మండలిలో ఆమోదించకుండా సెలెక్ట్ కమిటీకి పంపించి నందుకు ముఖ్యమంత్రికి ఆరోజు కోపం వచ్చి, అహంకారం ప్రదర్శించి మండలి రద్దుకు ఆఘమేఘాలపై అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి పంపించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాలు న్యాయబద్ధంగా లేవని న్యాయ నిపుణులు, మేధావులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# విద్యార్థులు అభివృద్ధి చెందాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్): : ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని విద్యార్థులు అభివృద్ధి చెందాలని భీమిలి డైట్ కాలేజ్ లెక్చరర్ పొన్నగంటి రమణ అన్నారు . బుధవారం మండలంలో ఆవసోమవరం పాఠశాలలో ఆయన ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సబ్బారపు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి 125 రూపే నాణాన్ని విడుదల చేయాలి



గొలుగొండ (విజయభాను న్యూస్): జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వినతి మేరకు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 125వ జయంతికి కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుపడానికి అంగీకరిం చినందుకు కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖా మంత్రి జి.కిషన్‌రెడ్డికి జాతీయ అల్లూరి సీతారామరాజు యువజ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీర భద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయితే అల్లూరి 125వ జయంతి సందర్భంగా ఆయన పేరున 125 రూపే నాణాన్ని విడుదల చేయాలని, అందుకోసం కిషన్‌రెడ్డి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతా రామరాజు ఇద్దరూ ఒకే సంవ త్సరం 1897లోనే జన్మించారని, ఇద్దరి మహనీయులు ఆశయాలు ఒక్కటేనన్నారు. కేంద్ర ప్రభుత్వం నేతాజీ పేరున 125 రూపే నాణాన్ని విడుదల చేయడం జరిగిందని, అదే విధంగా అల్లూరి పేరున 125 రూపే నాణాన్ని విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా కృషి చేయాలని కోరారు.

## టీడీపీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి, తిరుమల దేవి ఆధ్వర్యంలో
## జగన్ వేషధారునుకి సీమంతం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): జీవీఎంసీ 33 వ వార్డు నుంచి తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ పార్టీ ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మీద అసెంబ్లీ లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మీద వైసీపీ మంత్రులు, కొడాలి నాని , అనిల్ కుమార్ యాదవ్ ,ఎమ్మెల్యే లు అంబటి రాంబాబు , వల్లభనేని వంశీ , ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా విశాఖ టీడీపీ నాయకులు గత రెండురోజులుగా చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీనికి కొనసాగింపుగా బుధవారం టీడీపీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి, మహిళా నాయకురాలు విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి ఆధ్వర్యంలో మరింత వినూత్నంగా జగన్ వేషధారునికి సీమంతం నిర్వహించారు. మహిళా కార్యకర్తలు, నాయకామణులు ఉత్సాహంగా సీమంతం, పేరంటం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ జగన్ అసమర్థ పాలనతో, విలువల్లేని రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ కుమార్తెగా క్రమశిక్షణ తో పెరిగి రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేని భువనేశ్వరి పై అవాకులు చెవాకులు పేలిన దుష్టులు త్వరలోనే ఫలితం అనుభవిస్తారని జోస్యం చెప్పారు. రాష్ట్రాన్ని పాలించడం చేతకాక ప్రజల దృష్టి మరల్చేందుకు భజనపరులతో చంద్రబాబు కుటుంబాన్ని వ్యక్తిగతంగా దూషిస్తున్నారని విమర్శించారు. మాటతప్పడం, మడమతిప్పడమే జగన్ కి తెలిసిన విద్య అన్నారు. చేతకాని పాలనతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ ఏమాత్రం మానవతా విలువల్లేకుండా మహిళలపై కువిమర్శలకు నిరసనగా జగన్ మరియు ఆయన భజనపరులను ఆడంగులుగా వినూత్న సీమంత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకుని చంద్రబాబు కుటుంబాన్ని క్షమాపణ కోరాలని దుష్ట మంత్రిలను వెంటనే బర్తరఫ్ చెయ్యాలని చక్రవర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాగరపు చిన్న , కోనేటి సురేష్ , ఎల్లపు శ్రీను, సురేంద్ర, ఈరోతి చిన్న కుమార్ , యు పైడ్రాజు ఈ వినూత్న సీమంత కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## స్వర్గీయ హరి సాయి బాబు సంస్మరణ సభలో
## రాష్ట్ర నాగ వంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి

విశాఖపట్నం (విజయభాను న్యూస్): స్వర్గీయ హరి సాయి బాబు సంస్మరణ సభలో రాష్ట్ర నాగ వంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగ వంశం కుల అభివృద్ధికి హరి సాయి బాబు గారు ఎంతో కృషి చేశారని గుర్తచేశారు. రాష్ట్ర నాగ వంశం సంఘం ఉపాధ్యక్షులు బొడ్డు అప్పలనాయుడు గారు మాట్లాడుతూ సాయి బాబు గారు లేని లోటు రాష్ట్ర నాగ వంశం కులానికి తీరనిలోటని రాష్ట్రంలో వెనుకబడి ఉన్నటువంటి నాగ వంశం కులానికి రాష్ట్ర అధ్యక్షుడిగా హరి సాయి బాబు ఎన్నో పోరాటాలను అలాగే %దీజ-ణ% నుండి %దీజ-ూ% కు మార్చాలని మాకు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ కమిషన్ లకు అప్పుడు ఉన్నటువంటి గవర్నమెంట్ కు వినతి పత్రాలు ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్లి ఈ రోజు రాష్ట్రంలో నలు మూలల తెలిసేవిధంగా కృషి చేసునతువంటి వ్యక్తి హరి సాయి బాబు గారు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు విజయవాడ నగరం తాలాడసూర్యనారాయణ. నాగ వంశం కార్పొరేషన్ డైరెక్టర్స్ ఏర్నింట్ సుజాతా. కాళ్ళ ఆదినారాయ. నగర కమిటీకోశాధికారి కంటుబోతురామారావు. ఉపాధ్యక్షుడు తమ్మిన సన్నిబాబు. జాయింట్ సెక్రటరీ కాళ్ళ వెంకటరమణ. ఆర్గనైజింగ్ సెక్రటరీ కాళ్ళ శ్రీను మరియు కొందరు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, అంబికా బాగ్, మహారాణి పేట, విశాఖపట్నం దేవాలయము నందు గల ధ్వజ స్తంభమునకు ఇత్తడి తాపడము మరియు నివేదన శాల ప్రారంబోత్సవము సందర్భంగా నేడు లగు సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించుట జరిగినది. తదుపరి పునర్వసు సందర్భంగా శ్రీ స్వామి వారికి అభిశేఖము నిర్వహించుట జరిగినది.**






## డిప్రెషన్‌కు కారణాలు...
# నివారణోపాయాలు....!

ఏదైనా బాధాకరమైన సంఘటన జరిగినా, అనుకున్నది జరగకపోయినా, ఆర్థికంగా నష్టపోయినా, మానసికంగా బాధపడినా కాలక్షిక్రమంలో మరిచిపోతాం. కానీ ఈ బాధ ఎక్కువ కాలం కొనసాగి, దానిలో నుంచి బయటకు రాలేకపోవడమే డిప్రెషన్. దీనివల్ల మానసికంగా దిగులు, నిస్సత్తువలతో పాటు శారీరకంగా అనారోగ్యాలు కూడా చుట్టుముడతాయి. మూడు దశలు: తీవ్రతను బట్టి డిప్రెషన్‌ను మైల్డ్, మాడరేట్, సివియర్‌గా గుర్తించవచ్చు. మొదటి దశలో మనోవ్యా కులత తీవ్రత కొద్దిగా ఉంటుంది. కొంచె డల్‌గా ఉండటం, ఒంటరిగా ఉండ టాన్ని ఇష్టపడటం, పని సామర్థ్యం తగ్గడం లాంటివి కనిపిస్తాయి. రెండవ దశలో రోజువారీ కార్యక్షిక్రమాలు కుంటుపడతాయి. నిరాశతో ఉంటారు.

మూడోదశలో తీవ్ర పరిణామాలు కనిపిస్తాయి. ఆత్మన్యూనతా భావంతో కుంగి పోతూ, జీవించడం వ్యర్థమన్న భావనలో గడుపుతూ ఉంటారు. విచక్షణారహిత ఆలోచనలు, ఆత్మనింద, ఆత్మహత్య భావన లుం టాయి.

విశ్లేషణాశక్తి, హేతువాద దృక్పథం క్షీణించడమే ఇందు కు కారణం. లక్షణాలు: భయం, ఏకాగ్రత పోవడం, ఒంటరిగా ఉండిపోవడం, మానసిక అస్థిరత, అభవూదతా భావం, అనాసక్తి, విసుగు, కోపం, మతిమరుపు, జీవితం వ్యర్థమన్న భావన, ప్రతిదాని లోనూ చెడు జరుగుతుం దన్న భయం, వ్యతిరేక భావనలు. వీటికి తోడు తలనొప్పి, తలతిరగడం, అజీర్తి, నిద్రలేమి, నీరసం, బద్ధకం, శృంగారం పట్ల అనాసక్తి లాంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇవి రెండు వారాల కంటే ఎక్కువ కాలం ఉంటే దాన్ని డిప్రెషన్‌గా గుర్తించాలి. గర్భిణులు.. జర భద్రం: గర్భిణులు మనోవ్యాకులతకు గురైతే దాని ప్రభావం బిడ్డ ఎదుగుదలపై ఉంటుందనీ, పుట్టే పిల్లల్లో ప్రవర్తనా సమస్యలు తలెత్తుతాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి. తీవ్ర డిప్రెషన్ వల్ల మెదడు కుంచించుకుపోయి, భావోద్వేగాలపై అదుపు పోతుందని ఏల్ విశ్వవిద్యాలయ పరిశోధకులు కనుగొన్నారు. డిప్రెషన్‌కు గురైన వ్యక్తులు దైనందిన జీవితంలో ఏ పనినీ సమర్థవంతంగా నిర్వహించలేరు. దురలవాట్లకు బానిసలయ్యే అవకాశమూ ఉంది.

ఆలోచనా ధోరణులు మారుతాయి. ఏ పనిలోనూ ఆనందాన్ని ఆస్వాదించలేరు. జీవితం వ్యర్థమన్న భావనకు లోనవుతారు. మహిళల్లో ఎక్కువ: డిప్రెషన్ కూడా వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. కుటుంబంలో డిప్రెషన్ బాధితులుంటే తరువాతి తరం వాళ్లు కూడా సులువుగా డిప్రెషన్‌కు లోనవుతారు. పురుషుల్లో కన్నా స్త్రీలు రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా డిప్రెషన్‌కు గురవుతారు. మెదడులోని రసాయన ద్రవాల్లో ముఖ్యంగా సెరటోనిన్‌లో కలిగే అసమతుల్యతే డిప్రెషన్‌ను కలిగిస్తుందని పరిశోధనల్లో వెల్లడైంది. థైరాయిడ్ లాంటి సమస్యలున్న వారు డిప్రెషన్‌కు గురయ్యే అవకాశం ఎక్కువ. కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు, ఫ్లూ జ్వరం లాంటి వైరల్ సమస్యలు కూడా తాత్కాలిక డిప్రెషన్‌కి కారణమవుతాయి. ఇటీవలి కాలంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి డిప్రెషన్ బాధితుల సంఖ్యను రోజురోజుకీ పెరుగుతోంది. దీర్ఘకాలిక శారీరక, మానసిక సమస్యలతో ఇబ్బందిపడటం, పెరిగే వయసులో ఇంటి వాతావరణం ఆరోగ్యకరంగా లేకపోవడం, తల్లిదండ్రులు తరచూ పోట్లాడుకోవడం, విడాకులు తీసుకున్న తల్లిదండ్రులు, గృహహింసకు ప్రభావితం కావడం, మద్యం, పొగాకు లాంటి దురలవాట్లు, ఆర్థిక ఒడిదుడుకుల లాంటివన్నీ డిప్రెషన్‌కి దోహదపడతాయి. వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఊహించుకోవడం. అకస్మాత్తుగా ఆర్థిక పరిస్థితి దిగజారడం. ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ఉద్యోగాలు కోల్పోవడం, వేతనాలు తగ్గడం, సరిగ్గా ఇవ్వకపోవడం, ఇబ్బందికర వాతావరణంలో ఉద్యోగాలు చేయడం, కుటుంబానికి దూరంగా ఎక్కువ రోజులు పనిచేయాల్సి రావడం, ఎక్కువ పని ఒత్తిడి, డెడ్‌లైన్స్ కారణంగా ఎవరైనా సరే, డిప్రెషన్‌కు లోనవుతారు.

నివారణ: డిప్రెషన్ నుండి బయటపడాలంటే మరచిపోవడం అనేది ఒక గొప్ప మెడిసిన్ లాంటిది. ఏదైనా ఒక బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు దాని గురించే ఆలోచించకుండా మన మూడ్‌ను డైవర్ట్ చేసుకుని దానిని మరచిపోవడానికి ప్రయత్నించాలి. అట్లా ప్రయత్నించినట్లయితే మనం చాలా సులభంగా ఈ డిప్రెషన్ నుండి బయటపడటానికి అవకాశం ఉంటుంది. దేనినైనా సరే పాజిటివ్‌గా తీసుకోగలిగితే మనం డిప్రెషన్‌కు గురి కావలసిన అవసరమే ఉండదు.

# క్యాన్సర్‌ను నిరోధించడం ఎలా?





క్యాన్సర్ మానవులు మరణానికి ప్రధాన కారణాలలో ఒకటి. క్యాన్సర్ వ్యాధి వస్తే ప్రాణాలు పోవడం ఖాయమనే భావన చాలామందిలో ఉంది. అయితే వ్యాధిని ముందుగా గుర్తిస్తే దాని నుంచి బయటపడటం సాధ్యమేనని అంటున్నారు వైద్యులు. క్యాన్సర్ అంటే ఒకప్పుడు చికిత్సే లేని రాచపుండు. కానీ ఇప్పుడు క్యాన్సర్ గురించి అంతగా భయపడాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. చిన్నపాటి జాగ్రత్తలతో అసలు రాకుండా కూడా నివారించడం సాధ్యమే అవుతుంది. సిగట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం, మద్యం తీసుకోవడం మానేయడం, మంచి ఆహారం తీసుకో వడం అలవాటు చేసుకుంటే క్యాన్సర్ రిస్కు ఎంత ఉన్నా దాన్ని చాలావరకు జయించినట్టే. వంశంలో ఎవరైనా క్యాన్సర్ పేషెంట్లు ఉన్నవాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకోవడంతో పాటు అవసరమైన పరీక్షలు చేయించుకుంటే ఒకవేళ క్యాన్సర్ ఉన్నా మొదట్లోనే దాని మూలంతో సహా పెకిలించడం సాధ్యం అవుతుంది. క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే అంత సులువుగా నయం చేయవచ్చున్నది మరువకూడదు.

**1. బ్రోకలీ తినండి:** బ్రోకలీ క్యాన్సర్ నిరోధించడానికి సమర్థవంతంగా పనిచేసే సూపర్ ఫుడ్స్ లో ఇది ఒకటి. దాని ఖత్ఱఆమ్ఘితీఎఱఅశీస్త్రవఅఱఎ నాశనం అయినప్పటికీ, ఇది మైక్రోవేవ్ బ్రోకలీ సిఫార్సు లేదు. ఉడికించి లేదా ఆవిరి పట్టించి తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది.

**2. మీ మీల్స్ వెల్లుల్లి జోడించండి:** వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణములను కలిగి ఉంది. ఇది రోగనిరోధక వ్యవస్థ బలోపేతం చేస్తుంది మరియు క్యాన్సర్ నివారించడానికి సహాయం చేస్తుంది. అనేక అధ్యయనాలు వెల్లుల్లి విశేషంగా కడుపు క్యాన్సర్ ను నిరోధిస్తుంది.

**3. కొన్ని వ్యాయామాలు:** ఎటువంటి వ్యాయామం లేకుండా, చరుకుదనం లేని జీవన శైలి క్యాన్సర్ కు దారితీస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలోపేతం చేస్తుంది మరియు శరీరం రసాయనాలు, ఎంజైమ్లు మరియు హార్మోన్లు నియంత్రణ సహాయపడుతుంది.

**4. గాఢ నిద్ర:** మానవ శరీరం అన్ని పనులు సరిగ్గా పనిచేయడానికి రోజూ కనీసం 8గంట సమయం నిద్ర అవసరం. రెగ్యులర్ గా సరైన నిద్రవల్ల ఒక ఆరోగ్యకరమైన ఎండోక్రైన్ వ్యవస్థ మరియు క్యాన్సర్ పోరాడేందుకు దాని సామర్థ్యం నిర్వహించడంలో సహాయం చేస్తుంది. ఇది కూడా ఒక ఆరోగ్యకరమైన ఎండోక్రైన్ వ్యవస్థ ప్రోత్సహించడానికి పూర్తి చీకటి లో నిద్ర అవసరం.

**5. ప్రాసెస్డ్ ఫుడ్స్ నివారించండి:** అనేక అధ్యయనాల ప్రకారం ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు చక్కెర గణనీయంగా ఉన్న ఆహారాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని తేలింది. అన్ని హెల్తీ డైయట్ ను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండి క్యాన్సర్ తో పోరాడా గుణాలు కలిగి ఉంటుంది.

**6. గుడ్లు:** క్యాల్షియం సప్లిమెంట్ తో పాటు విటమిన్ డి. పుష్కలంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల పెద్దగ్రేగు పాలిప్స్ (ప్రెద్ద ప్రేగు క్యాన్సర్) కారకాలను తగ్గిస్తుంది.

**7. నీరు:** మీరు బాత్రూంలో కు వెళ్ళిన ప్రతిసారీ, నీరు ఒక గ్లాసు త్రాగడం వల్ల బ్లాడర్ క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చుని 1996 లో మెడిసిన్ న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ప్రచురించిన ఒక అధ్యయనం లో ప్రేర్కొనబడినది. ప్రతి రోజు నీటి ఆరు 8-ఔన్సు గ్లాసెస్ త్రాగే పురుషుల శరీరంలో పిత్తాశయ క్యాన్సర్ వ ప్రమాదం సన్నగిల్లిందని కనుగొన్నారు. మరొక అధ్యయనంలో మహిళలు 45 శాతం తమ ప్రమాదాన్ని తగ్గించడంలో నీరు బాగా సహాయపడిందని పెద్ద ప్రేగు క్యాన్సర్ బారీ నుండి విముక్తి పొందారని కనుగొనబడింది.

**8. గ్రీన్ టీ:** ఒక టీ అలవాటు పడుతుంది. గ్రీన్ టీ యొక్క వైద్యం శక్తులు వేల సంవత్సరాలుగా ఆసియా విలువ జరిగింది. వెస్ట్ లో, కొత్త పరిశోధన ఇది క్యాన్సర్లు వివిధ అలాగే గుండె వ్యాధి వ్యతిరేకంగా రక్షిస్తుంది చెబుతాడు. కొంతమంది శాస్త్రవేత్తలు EGCG అని గ్రీన్ టీ లో ఒక రసాయన ఎప్పుడూ కనుగొన్నారు అత్యంత

శక్తివంతమైన anticance కాంపౌండ్స్ ఒకటిగా ఉంటుంది



భావిస్తున్నారు.

**9. చేపలు:** ఆస్ట్రేలియన్ పరిశోధకల అధ్యయనం ప్రకారం వారానికి రెండు మూడు సార్లు చేసులు తిన్న వారికి దాదాపు రక్త క్యాన్సర్, మైలోమా, మరియు హాడ్జికిన్స్ లింఫోమా అభివృద్ధి చెందే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఇతర అధ్యయనాల ప్రకారం మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ యొక్క ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**10. అధిక క్రొవ్వులను తగ్గించండి:** అధిక కొవ్వు జంతు ప్రోటీన్ తగ్గించి ఆలివ్స్ ను తీసుకోవడం ఉత్తమం.

అధిక క్రొవుఉన్న మాసాంహారం తిన్నమహిళల్లో హాడ్జికిన్స్ లింఫోమా అభివృద్ధి చెంది 70 శాతం మందిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉందని కనుగొన్నారు. కాబట్టి, తక్కువ కొవ్వు ఉన్నది తినడం మంచిది. క్రొవ్వు అదికంగా ఉండే జంతు మాంసం తినడం కంటే చేపలు, పౌల్ట్రీ ఉత్పులు తినడం, ఆలివ్ నూనె వాడడం చాలా ఆరోగ్యకరం.

## నీళ్లు సరిగ్గా తాగడం లేదని తెలిపే డేంజర్ సంకేతాలివే..

నీళ్లు తాగుతున్నారా ? అంటే బాగా తాగున్నాను అన్న సమాధానమే చాలా మంది చెబుతారు. కానీ.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక బాటిల్ లేదా ఒక లీటర్ కూడా నీళ్లు తాగి ఉండరు. ఇది ఒకరు, ఇద్దరి సమస్య కాదు. చాలా మంది నీళ్లు తాగాలంటే చాలా బద్ధకంగా ఫీలవుతారు. అలాగే నీళ్ల తాగడం అంటే.. ఏదో మెడిసిన్ తాగినట్టు ఫీలవుతుంటారు. కానీ.. నీళ్లు తాగడం చాలా అవసరం. ఎందుకంటే.. మనుషుల శరీరం మూడోవంతు నీటితోనే నిర్మాణమై ఉంటుంది. కాబట్టి నీళ్లు సరిగా అందకపోతే.. శరీరంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. 10 రోజుల్లో ఎఫెక్టివ్ గా బరువు తగ్గించే వాటర్ డైట్ శరీరంలోని ప్రతి భాగం, ప్రతి చిన్న అవయవం, టిష్యూ, కణం అన్నీ కూడా నీటిపై ఆధారపడి ఉంటాయి. శరీరానికి సరిపడా నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఫ్లూయిడ్స్ స్థాయి బ్యాలెన్స్ గా ఉంటుంది. బాడీ టెంపరేచర్ రెగ్యులేట్ అవుతుంది. మలినాలు బయటకు వెళ్లడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అంతే చర్మం ప్రకాశవంతంగా కనిపించడానికి కూడా నీళ్లు తాగడం తప్పనిసరి. రైస్ వాట్రతో మైండ్ బ్లోయింగ్ బెన్ఫిట్స్ అయితే శరీరానికి కావాల్సిన స్థాయిలో నీళ్లు అందకపోతే.. శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయి.

## ఇలా చేస్తే.. అల్సర్ మాయం!



ఈ నవీన యు గంలో చాలా మందిని వేధి స్తున్న సమ స్య గ్యాస్ట్రిక్ అల్సర్. దీ నికి కారణం మారిన జీ వన శైలి విధానమే అని చెప్పవచ్చు. వేళకు తీసుకోని ఆహారం, తీసు కున్నా హడా వుడిగా క్షణాల్లో ముగించటం, చీటికి మా టికి చిరాకు, కారణం లేకుండానే కోపం.... వీటితో పాటు నిత్యం ఎదుర్కొనే మానసిక ఒత్తిడి తోడుకావ టంతో 'గ్యాస్ట్రిక్ అల్సర్' సమస్య తీవ్ర రూపం దాలుస్తుంది. కడుపు పై బాగంలో వచ్చేటటువంటి అలర్స్ గా భావిస్తారు. అల్సర్ అనేది కడుపులో యాసిడ్ ఫుడ్స్ జీర్ణం అవ్వడం కానీ లేదా చిన్న పేగు యొక్క గోడలు పాడవుతాయి. ఒక్కోసారి ఒత్తిడి, డయట్ మరియు జీవనశైలిలో మార్పులు ఇవన్ని కూడా అల్సర్‌కు కారణం అవుతాయి. పస్తుత సైంటిస్ట్‌ల పరిశోధనల ప్రకారం అల్సర్ కు హిలికోబ్యాక్టర్ పైలోరి, లేదా హెచ్ పైలోరి అనే బ్యాక్టీరియా కూడా కారణం కావచ్చు అని కను గొన్నారు. **లక్షణాలు:** జీర్ణాశయంలో అల్సర్ ఏర్పడటం వల్ల కడుపులో నొప్పి, మంట రావటం తేనుపులు ఎక్కువగా ఉండటం, గ్యాస్‌తో పొట్ట మొత్తం ఉబ్బినట్లుగ ఉండటం, కడుపులో గడబిడలతో పుల్లటి తేనుపులు రావడం, తిన్నది సరిగా జీర్ణం కాక పోవటం, వాంతులు కావటం వంటివి వుంటాయి. అకస్మాత్తుగా అర్ధరాత్రి కడుపు పైభాగంలో నొప్పి, మంటతో నిద్రాభంగం కావడం ఏమీ తినకపోతే కడుపునొప్పి రావడం ఏదైనా తినగానే వాంతులు కావడం. భోజనం మొత్తం తినలేకపోవడం, అంటే... కాస్తంత తినగానే కడుపు నిండిపోయినట్లు అనిపించడం. **జాగ్రత్తలు:** ఫాస్ట్‌ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్, మసాలాలు, వేపుళ్ళు మానివేయాలి. ఆల్క హాల్ మానేయాలి. నిల్వ ఉంచిన పచ్చళ్లు తినటం చేయకూడదు. వేళకు ఆహారం తీసుకోవాలి. నీరు సరిపడేంతగా త్రాగాలి. ఇవే కాకుండా కొన్ని సహజ పద్ధతులను పాటించి అల్సర్స్ మళ్లీ మళ్లీ రాకుండా కాపాడుకుందాం... **1. రెడ్ క్యాబేజ్:** క్యాబేజ్ ను అలాగే తినడం కానీ లేదా జ్యూస్ చేసుకొని తాగడం కానీ చేయడం వల్ల అల్సర్ కు ఉపశమనం కలిగించవచ్చు. **2. నిరంతర కడుపునొప్పి:** కడుపులో నొప్పి, ఆబ్డోమినల్ పెయిన్, వంటివి ఉన్నాయోమని వైద్యపరిక్షలు చేయించుకోవడం వల్ల అల్సర్ ఉన్నది లేనిది తెలుస్తుంది. ఇది. అల్సర్ కు మొదటి లక్షణం, ఇతర లక్షణాలు జలుబు, వాంతులు, గ్యాస్, కడుప

**3. డాక్టర్ సలహా:** అల్సర్ కు ట్రీట్మెంట్ తీసుకొన్న తర్వాత కూడా అల్సర్ తగ్గనట్టైతే బౌల్ మూమెంట్లో బ్లడ్ ఉన్నా, లేదా వాంతి, లేదా మీ లక్షణాలు ఎక్కువగా ఉండి మాత్రలకు తగ్గనప్పుడు తిరిగి డాక్టర్ ను సంప్రదించాలి. దాంతో డాక్టర్ ఈ క్రింది టెస్ట్ నుల చేయించుకోమని సలహా ఇస్తారు. **4. చికిత్సపద్ధతులు అవలంబన:** ఈ టెస్ట్ అన్ని జరిపించిన తర్వాత డాక్టర్ సూచనలు తప్పక పాటించాలి. చాలా వరకూ అల్సర్ కు గల కారణాలు తీసుకొని ట్రీట్మెంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. అల్సర్ అధికంగా ఉండే భరించలేని సమయంలో సర్జరీ తప్పనిసరి అవుతుంది. **5.ఫైబర్ ఫుడ్:** ఫైబర్ అధికంగా ఉన్నటువంటి తాజా పండ్లు మరియు వెజిటేబుల్స్ తరచూ మీ డైయట్ లో చేర్చుకోవడం వల్ల అల్సర్ బారీన పడకుండా మిమ్మల్మి కాపాడుకోవచ్చు. **6.ఫ్లెవనాయిడ్స్:** ఫెవనాయిడ్స్ అధికంగా ఉండేటటువంటి ఆహారంను, పానీయాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది.

## అందానికి ప్రియ నేస్తం..
# ఊబకాయానికి బద్ధ శత్రువు





కీరదోసకాయకు ఆకట్టుకునే రూపం లేదు. దీని రుచియేమో చిరు చేదు. అయినా కూడా ఇష్టంగానో, కష్టంగానో తింటూనే ఉంటాం. అందుకే దాదాపుగా ప్రతి ఇంట్లో రోజు కనిపిస్తూనే ఉంటుంది. వేసవిలో అయితే మరీనూ. అదే మరి కీరదోసకాయ'గొప్పదనం. ప్రతి రోజూ మనం తినడానికి ఎన్నో రుచికరమైన పండ్లు , కూరగాయలు ఉండగా పనిగట్టుకుని మరీ అంతా కీర ముక్కలనే ఎందుకు తింటారు? ఇది ఆరోగ్యానికి చక్కని ఔషధం.

సౌందర్యానికి ప్రియనేస్తం. ఊబకాయలకు బద్ధ శత్రువు. అన్నిటికీ మించి కీరకాయ.... వేసవి దాహం.. తాపం తీర్చే మంచినీటి భండాగారం. ప్రధానంగా దీన్ని సలాడ్స్ లో, ఎక్కువగా ప్రపంచవ్యాప్తంగా తింటున్నారు. కాయ.... పండా...? శాస్త్రీయంగా చెప్పాలంటే పండే ... కాని పచ్చిగా ఉండగానే కోసి తింటాం కాబట్టే టొమాటో మాదిరిగా కీర దోసకాయను కూడా తినే కూరగాయగానే చెప్పాలి. అదిగాక దాహాన్ని తీర్చి వంటిని చల్ల బరచడంలో పుచ్చకాయ(కర్భూజాను) మించిన కాయ కీర దోస కాయ. ఇందులో ఉండేది 96% శాతం నీరే. దాహం ఇట్టె తీరిపోతుంది.



ముఖ్యంగా ఊబకాయలకు ఆకలి అనిపించగానే కొన్ని కీరకాయ ముక్కలు తింటే పొట్ట ఇట్టె ఫుల్ అయిపోతుంది. క్యాలరీలు చేరావు. కాబట్టి.

ఇది వారి పాలిట ఓ రకముగా అక్షయ పాత్రే. అయితే ఇందులో ఉండే ఫినైల్థియో కార్బైడ్ కారణంగా కీర కాస్త చేదుగా అనిపిస్తుంది. అందుకే చాలామంది తోడిమకి దగ్గరగా ఉన్న ఆ చివర భాగాన్ని కొంత మేరకు తీసేస్తారు. కొందరైతే దీంతో ఊరగాయ కూడా పెడతారు. దీనిలో ఉన్న మంచి వాసన కారణంగా ఫెర్ ఫ్యూమ్ లో కూడా వాడతారు. దీని చల్లని గుణం కరణంగా మందులు, క్రీములలో దిన్ని వాడుతుంటారు.

# ఉపరాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు





విశాఖపట్నం : జిల్లాలో 4 రోజుల పర్యటన అనంతరం గౌరవ భారత ఉపరాష్ట్ర పతి శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు బుధవారం సాయంత్రం 4.40 గం. లకు ప్రత్యేక విమానము లో న్యూ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భముగా ఉప రాష్ట్రపతికి విమానాశ్రయం లో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున, కమిషనర్ ఆఫ్ పోలీస్ మనీష్ కుమార్ సిన్హా, ఎమ్ ఎల్ ఎ, పి. జి. వి.ఆర్ నాయుడు నేవీ అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఆర్.కె.బీచ్ లో కార్తీక దీపోత్సవం



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : ఈ నెల 29న తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఆర్.కె.బీచ్ లో కార్తీక దీపోత్సవం జరగనున్నదని అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జాయింట్ కలెక్టర్ ఎం. వేణు గోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో కార్తీక దిపోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఆర్.కె.బీచ్ కాళీమాతా మందిరం ఎదురుగా గల ఖాళీ ప్రదేశంలో దీపోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 29 వ తేది సోమవారం సాయంత్రం 6గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనున్నదన్నారు. ధీపారాధనకు సుమారు 2,500 మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నదన్నారు. స్వామి వారి ఉత్సవ మూర్తులు ఎం.వి.పి.కాలనీ టి.టి.డి కళ్యాణమండపం నుండి తోమాల సేవ, విశేష అర్చనలు అనంతరం మధ్యాహ్నం 2గంటల నుండి ఊరేగింపుగా ఆర్.కె.బీచ్ దీపోత్సవం జరిగే ప్రాంతానికి రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ఎస్.వి.బి.సి చానల్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుందన్నారు. బీచ్ రోడ్డుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కోవిడ్ ప్రోటోకాల్ ను పాటిస్తూ పటిష్టమైన పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేయాల్సిందిగా ఎ. సి. పి. ని ఆదేశించారు. అదే విదంగా వాహనాలు పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. ప్రత్యేక వైద్య శిబిరం, అంబులెన్స్ లను సిద్ధం చేయాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు.

అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలలో భాగంగా అగ్నిమాపక శకటాలను సిద్ధంగా ఉంచాల్సిందిగా అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడం, మొబైల్ టాయిలెట్ లను ఏర్పాటు చేయాల్సిందిగా జి.వి.ఎం .సి ఎడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ పెంచల కిశోర్, జి.వి.ఎం .సి ఎడిషల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎ.సి.పి. హర్షిత చంద్ర, మెడికల్, ఎండోమెంట్స్, పిషరీస్, టి.టి.డి ధార్మిక సంస్థ ప్రతినిధులు హిమాంశ్ ప్రసాద్, గ్రంది రాజేష్ తదితరులు హాజరైయ్యారు.

# ఏయూతో టికాబ్స్-ఇ సంస్థ ఎంఓయూ

## సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా అవగాహన ఒప్పందం



వీసీ ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు

ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వ విద్యాలయంతో ది సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ అప్లయిడ్ బయోలాజికల్ సైన్సెస్ అండ్ ఇంటర్‌పూర్యనర్ షిప్(టికాబ్స్ -ఇ ) సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యకమ్రంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, టికాబ్స్-ఇ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రవికిరణ్ ఎస్.వై లు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందలో భాగంగా రెండు సంస్థలు సంయుక్తంగా పరిశోధన రంగంలో పనిచేస్తాయి. సంయుక్తంగా పేటెంట్‌లు సాధించే దిశగా నడుస్తాయి. విద్యార్థులకు ఉపయుక్తంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడతారు. లైఫ్ సైన్సెల్‌లో కరికులం డిజైన్ దిశగా అవసరమైన సూచనలు అందిస్తారు. ఏయూ జువాలజీ విభాగంలో ప్రత్యేకంగా ప్రయోగశాలను సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, జువాలజీ విభాగాధిపతి ఆచార్య యు.షమీమ్, ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదు: మంత్రి పెద్దిరెడ్డి



తిరుపతి: ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఒక్క సెంటు పంట నష్టపోయినా ఆదుకుంటామన్నారు. చంద్రబాబుకు రాజకీయ ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. జిల్లాలో రోడ్లు, పంటలు 70-80 శాతం నష్టం వాటిల్లింది. వరద నష్టం అంచనా వేస్తున్నాం. ఇది ప్రకృతి విపత్తు. ఊహించని నీరు రావడం వల్ల అన్నమయ్య ప్రాజెక్టు తెగింది. తప్ప, ఇందులో ఎవరి తప్పులేదు. అధికారంలోకి రావాలన్న ధ్యాసతోనే చంద్రబాబు మాపై విమర్శలు చేస్తున్నాడు. తాను అధికారంలోకి వచ్చాక వరద బాధితులకు పరిహారం ఇస్తానని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందని మంత్రి పెద్దిరెడ్డి ఎద్దేవా చేశారు.

# ప్రతి దుకాణం ముందు డస్ట్‌బిన్లు తప్పనిసరిగా ఉండాలి

- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : ప్రతి దుకాణం ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు తప్పనిసరిగా ఉండాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్. జి. లక్ష్మీశ ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అనకాపల్లి జోన్ పరిధిలోని బండిగాడి వీధి, ఎన్టీఆర్ మార్కెట్, బాలాజీరావు పేట, వేల్పుల వీధి, జోనల్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దుకాణాల ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు సరిగా కనిపించడం లేదని, ప్రతి దుకాణాదారులుకి మూడు, నాలుగు రోజులపాటు చెత్త డబ్బాలు నిర్వహణపై అవగాహన కల్పించాలని, మాట వినకుంటే వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లును ఆదేశించారు. వేల్పుల వీధి జిమ్ వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. అనకాపల్లి లోని చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించి నగరంలో రోజువారి చెత్త ఎంత ఉత్పత్తి అవుతుంది ఎంత చెత్త తరలిస్తున్నారని ఆరా తీశారు. చెత్త తరలింపు కేంద్రాన్ని మరో చోటికి తరలించే ప్రయత్నం చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. అనకాపల్లి జోన్ లోని పారిశుధ్యాన్ని ఒక చాలెంజ్ గా ఎదుర్కోవలసి ఉంటుందని, కష్టపడి పారిశుధ్య నిర్వహణ చేయాలని, అందుకు ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం పారిశుద్ధ కార్మికులుచే పనిచేయించి నగరాన్ని శుభ్రంగా ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా దుకాణాల ముందు ఉన్న వ్యర్థాల పైనా, ప్లాస్టిక్ నివారణపైన, మల మూత్ర విసర్జన పైన, చెత్త డబ్బాలు నిర్వహణ పైన నెల రోజులు పాటు అవగాహన కల్పించాలని సూచించారు. దుకాణాల ముందు ఉన్న చెత్తను ఆ దుకాణాదారులే బాధ్యత వహించి చెత్తను ఎత్తివేయాలని సూచించారు. ఇండ్లకు ఇచ్చిన లోనునకు వన్టైమ్ సెటిల్మెంట్ చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా టీమూలా వారీగా వెళ్లి “లోన్” తీసుకున్న వారికి అవగాహన కల్పించి వారిచే “లోన్” వన్టైమ్ సెటిల్మెంట్ ద్వారా కట్టించాలని తెలిపారు. వన్టైమ్ సెటిల్మెంట్ పై ఆర్.డి.ఓ, జోనల్ కమిషనర్ కలిసి పనిచేసి “లోన్” బకాయి ఉన్న వారిచే “లోను” కట్టించేలా చూడాలని ఆదేశించారు.



ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్-ఎల్ జి.శాస్త్రి, జోనల్ కమిషనర్ కనక మహా లక్ష్మి, ఆర్టీవో సీతారామారావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజారావు, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటరావు, పట్టణ ప్రణాళిక అధికారి అమ్మాజి, ఎఎంఒహెచ్ తిరుమల రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ పోలీసింగ్‌లో సర్వేలో ఏపీ అరుదైన రికార్డు..



అమరావతి ( విజయభాను న్యూస్) : జాతీయ స్థాయిలో ఘనతను చాటిన ఏపీ పోలీస్ శాఖను సీఎం వైఎస్ జగన్ అభినందించారు. ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించినందుకు ఏపీ పోలీసుశాఖను సీఎం మనస్పూర్తిగా అభినందించారు. ఇదేరీతిలో ప్రజలకు మరిన్నిసేవలను నిర్ణీతత సమయంలో అందించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. కాగా, ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్, పోలీసు ఉన్నతాధికారులు సచివాలయంలో సీఎంని కలిశారు. ఆ తర్వాత.. స్మార్ట్ పోలీసింగ్ సర్వే వివరాలను సీఎం జగన్‌కి వెల్లడించారు. ఇండియన్ పోలీస్ ఫౌండేషన్ స్మార్ట్ పోలీసింగ్ సర్వేలో.. ఏపీ పోలీసింగ్ నెంబర్‌వన్ ర్యాంక్ సాధించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించిన ఈ ఫౌండేషన్.. తొమ్మిది ప్రామాణిక అంశాల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలలో సర్వే చేపట్టిందని డీజీపీ తెలిపారు. 2014లో డీజీపీల సదస్సులో ప్రధాని మోదీ పిలుపు మేరకు స్మార్ట్ పోలీసింగ్ పద్ధతులను పాటించామని తెలిపారు. ఆయా రాష్ట్రాలలో పోలీస్ ఫౌండేషన్ ఏడేళ్లుగా సర్వే నిర్వహిస్తుందన్నారు. ఈ ఏడాది ఏపీ తొలిసారిగా మొదటి ర్యాంకు సాధించిందని డీజీపీ వివరించారు.

ఏపీ పోలీస్ శాఖ.. ప్రజల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఐపిఎఫ్ఐపిఎఫ్ అధ్యయనం చేస్తుందని అన్నారు. దీనిలో రిటైర్డు డీజీలు,ఐపీఎస్‌లు,ఐఏఎస్‌లు, ఐఐటీ ప్రొఫెసర్లు, పౌరసమాజ ప్రముఖులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. పౌరులపట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించడం, జవాబుదారితనం, ప్రజల నమ్మకం విభాగాల్లో ఏపీ నెంబర్ వన్ స్థానం సాధించిందని అన్నారు. సెన్సిటివిటీ, పోలీసుల ప్రవర్తన, అందుబాటులు పోలీస్ వ్యవస్థ, టెక్నాలజీ ఉపయోగం విభాగాల్లో అత్యుత్తమ ర్యాంకింగ్ కనబర్చిందని డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యన్నార్, అడిషనల్ డీజీ (బెటాలియన్స్) శంకబ్రత బాగ్చి, డీజీ (టెక్నికల్ సర్వీసెస్) పాలరాజు, గుంటూరు రేంజ్ డీఐజీ త్రివిక్రమ్ వర్మ, గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ హాజరయ్యారు.



# 13 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

అమరావతి ( విజయభాను న్యూస్) : ఇంటర్మీడియెట్ మార్చి-2022 పబ్లిక్ పరీక్షలకు ఫస్టియర్, సెకండియర్ రెగ్యులర్ విద్యార్థులు, గతంలో ఫెయిలై మళ్లీ పరీక్షలకు హాజరవ్వాలనుకొనే విద్యార్థులు డిసెంబర్ 13వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించవచ్చని ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి ఎం.వి.శేషగిరి బాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఫీజుల వివరాలతో మంగళవారం బోర్డు ప్రకటన జారీ చేసింది. ఆలస్య రుసుములతో 2022 జనవరి 20 వరకు గడువు ఉందని పేర్కొంది. ఆలస్య రుసుము రూ.120తో డిసెంబర్ 23, రూ.500తో డిసెంబర్ 30, రూ.1,000తో 2022 జనవరి 4, రూ.2 వేలతో జనవరి 10, రూ.3 వేలతో జనవరి 17, రూ.5 వేలతో జనవరి 20 వరకు పరీక్ష ఫీజులను చెల్లించవచ్చునని వివరించింది. దరఖాస్తు రుసుము, పరీక్షలకు సంబంధించి ఫీజులను (పేపర్ల వారీగా, సంవత్సరాల వారీగా), ఇతర అంశాలను సర్క్యులర్‌లో పొందుపరిచింది.

**పీహెచ్‌డీ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం**

పీహెచ్‌డీ పార్ట్‌టైం, ఫుల్‌టైం కోర్సులు, ఎంఎస్ (బై రీసెర్చ్) కోర్సుల్లో చేరడానికి ఏపీ నిట్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. డిసెంబర్ 2021 సెషన్‌కు సంబంధించి అర్హులైన వారిని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరింది. దరఖాస్తులకు డిసెంబర్ 4 వరకు గడువు ఉన్నట్లు నిట్ అధికారులు మంగళవారం తెలిపారు. పార్ట్‌టైం కోర్సులో 148 సీట్లు, ఫుల్‌టైం కోర్సులో 144 సీట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారిని రాతపరీక్ష, ఇంటర్వ్యూ పద్ధతుల్లో ఎంపిక చేయనున్నారు. మరిన్ని వివరాలు www.nitandhra.ac.in/main లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com